VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/4

విశాలాంధ్ర

సంపుటి 24 పంచిక 224 | విజయవాడ 22—11—74 శుక్రవారం | 6 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

10 మంది స్మగ్లర్ల కాల్చివేత

కాబూల్, నవంబరు 21

సరిహద్దుల్లో స్మగ్లింగ్ వ్యతిరేక కార్యక్రమం ప్రారంభించిన అనంతరం 10 మంది స్మగ్లర్లను కాల్చి చేసినట్లు నేడిక్కడ అధికార ప్రకటనలో తెలియచేయబడింది.

సక్రమ డాక్యుమెంట్లు లేకుండా సరిహద్దులను దాటి వెళ్ళేందుకు ప్రయత్నించిన 39 మంది విదేశీయులతోపాటు 3333 మంది స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు ఆ ప్రకటన తెలిపింది.



ఈ నెల 20న రాజమండ్రివద్ద రైలు-కం-రోడ్డు బ్రిడ్జికి రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభిస్తున్న దృశ్యం

హోంమంత్రి తిరస్కృతి

తుల్‌మోహన్ కేసు హక్కుల కమిటీకిచ్చేందుకు

న్యూఢిల్లీ, నవంబర్ 21

శ్రీ వెన్నులం కుంభకోణంలోఉన్న పార్లమెంటు సభ్యుడుతుల్‌మోహన్‌రామ్ ప్రవర్తనను నేడుగా హక్కుల కమిటీకి నివేదించాలని కొందరు సభ్యులు చేసిన డిమాండ్‌ను హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు లోక్‌సభలో తిరస్కరించారు.

1951 లో ముద్గల్ కేసు మాదిరిగాకాక ఈ కేసులో ప్రవర్తనలో అనవసర తనలను నేరం నమ్మకంతో గట్టిగా ముడివడి ఉన్నాయి. వీటిలో జయదేవరావు శోకం కూడా ఉంది అనవసర తనలపై ఎలాంటి శిక్షనైనా తీసుకునేవుంది కోర్టు తీర్పుకై వేచిచూడడం సభాసాంప్రదాయాలకు అనుగుణంగా ఉంటుంది అని శ్రీ రెడ్డి చెప్పారు.

దీనికి ప్రత్యుత్తరమిస్తూ ఆనిర్ణయం తెలిపారు. కుంభకోణం విషయమై గతంలో ప్రకటన చేసిన మంత్రులెవరూ సభా హక్కులను ఉల్లంఘించలేదని హోంమంత్రి అన్నారు.

మంత్రులు చెప్పినట్లుగా వి. వి. ఐ. పి దీక్ష వచ్చిన వెంటనే విషయాలను సభకు నివేదించుతూలేదన్న విమర్శను ఆయన ప్రస్తావించారు. పరిశోధన జరిపే అధికారి, తన పరిశోధన పూర్తి కాగానే మేజిస్ట్రేట్ దగ్గరకు వెళ్ళాలి. అప్పుడు దీనిగురించి తీర్పు ఇవ్వడం జరుగుతుంది అని శ్రీ రెడ్డి చెప్పారు.

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సమ్మె నోటీసు

కొత్తగూడెం, నవంబరు 20

వైస్రాయ్ క్షేత్ర సంప్రదింపుల కమిటి సమావేశంలో అంగీకరించబడిన నిర్ణయాలను అమలు పరచటంలో ప్రభుత్వం పైపట్టం చెందనందున ఈనెల 25,26 తేదీలలో రెండు రోజుల సమ్మెను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కొమరయ్య సమ్మె నోటీసు ఇచ్చారు.

సంయుక్త కార్యాచరణ కమిటి పిలుపు మేరకు సింగరేణి కాలరీస్‌లోని కార్మికులు అందరికి శ్రీ కొమరయ్య ఈ పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వ పరిశీలన కోసం అక్టోబరు 28, 29 తేదీలలో జరుగ తలపెట్టిన రెండు రోజుల సమ్మె వాయిదా వేయబడింది ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావటంలో విఫలమైంది

ప్రభుత్వం మొండి వైఖరిని అవలంబిస్తే డిసెంబరు 9 వ తేదీ నుండి కార్యకలాపాలు నిరవధిక సమ్మెకు సమాయత్తం కావలసిందిగా శ్రీ కొమరయ్య కార్మికులను కోరారు.

భారత్‌లో అపారమైన నూనె నిక్షేపాలు

26 కొత్త క్షేత్రాలున్నట్లు

సోవియట్ మంత్రి వెల్లడి

మాస్కో, నవంబరు 21

భారత నూనె, సహజ వాయు కమిషన్‌లో కలిసి, సోవియట్ సంస్థలు 160 కి పైగా ప్రాంతాలలో అన్వేషణ జరపగా 26 నూనె నిధులు తమకున్నట్లు సోవియట్ నూనె పరిశ్రమ మంత్రి వి. షాసిన్ నేడిక్కడ వెల్లడించారు

భారత్‌లో 1 కోటి 6 లక్షల టన్నుల కిలోమీటర్ల భూభాగంలో నూనె, సహజ వాయు నిధులున్నాయని ఆయన తెలిపారు

నూనె,సహజవాయు కమిషన్‌తన నూనె నిధుల్లో ఉత్పత్తి ఇప్పటికే 41 లక్షలటన్నులకు చేరుకుంది సోవియట్, భారత కాత్త సాంకేతిక సహకారం తన శక్తిని విరూపించుకుంది. మన సహకారం పరిశ్రమ యావత్తు చూస్తే ఇదే తెలుస్తుంది. భారత నూనె పరిశ్రమ ముందున్న మహత్తర కర్తవ్యాలకు పరిష్కారాలను ఈసహకారం చూపగలదన్న విశ్వాసం నాకుంది అని షాసిన్ అన్నారు.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు

ఐరోప నుండి దక్షిణ ఆఫ్రికా బహిష్కరణకు కృషి కొనసాగింపు

న్యూఢిల్లీ, నవంబరు 21

ఐ రా స. మంచి కార్యం కారణ దక్షిణాఫ్రికా బహిష్కరింపబడేట్లు చూచేందుకు భారత్ తన ప్రయత్నాలను కొనసాగిస్తుందని విదేశాంగ శాఖ డిప్యూటి మంత్రి శ్రీ బిసన్‌పాల్‌దాస్ నేడు లోక్‌సభలో తెలియ చేశారు

భద్రతామండలి ఆనవర్ అసెంబ్లీ సమావేశాలలో ఇటీవల భారత్ నిర్వహించిన పాత్రను గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన పై విషయం చెప్పారు.

ప్రస్తుత సమావేశంనుండే దక్షిణాఫ్రికా బహిష్కరింపబడింది. ఐ రా స నిబంధనావళిని ఉల్లంఘించటాన్ని, అత్యాహంకారాన్ని కొనసాగిస్తున్న దక్షిణాఫ్రికాను ప్రపంచ సంస్థనుండి బహిష్కరించేట్టు చూచేందుకు భారత్ శాయశక్తులా కృషి చేస్తుంది అని ఆయనన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీల పనితీరు మెరుగు

గత 7 మాసాలలో దేశంలోని 5 ముఖ్యమైన ఉక్కు ఫ్యాక్టరీల పనితీరు గణనీయంగా మెరుగు పడిందని నేడు లోక్‌సభలో ఉక్కుగనులశాఖ మంత్రి శ్రీ తంద్ర జిత్‌యాదవ్ తెలియచేశారు

ఈ ఫ్యాక్టరీలు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాయని ఆయనన్నారు.

భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీలో ఉత్పత్తి లక్ష్యంలో 106 శాతం సాధించబడింది దుర్గాపూర్ ఉక్కుఫ్యాక్టరీలో 92శాతం, రూర్కెలా ఫ్యాక్టరీలో 80శాతం ఉత్పత్తిలక్ష్యంసాధించబడింది. ఈ ఫ్యాక్టరీల కవసరమైన దిగుమతులు, రవాణా, విద్యుత్ నిర్వహణ, తదితర సౌకర్యాలను కల్పించేందుకు భారత ఉక్కుసంస్థ ఏర్పాటు చేసిన సమన్వయ కమిటి ప్రయత్నిస్తున్నది. పారిశ్రామిక సహకారంలోనూ సంతృప్తి కలదని ఆయనన్నారు.

లాల్ బహదూర్‌శాస్త్రి రక్తపరీక్ష నివేదిక అపహరణ

సి. ఐ. ఎ. చే

న్యూఢిల్లీ నవంబరు 20

మాజీ ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి రక్త పరీక్షపై నివేదికను సి ఐ ఎ దొంగిలించినట్లు పత్రికలలో వచ్చిన వార్తలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయని నేడు లోక్‌సభలో హోంశాఖ స్టేట్ మంత్రి ఓంమెహతా తెలియచేశారు

ఈ వార్తను ధృవీకరించటానికి ప్రభుత్వం వద్దనమాచారం లేదని ఆయనన్నారు

రాష్ట్రపతి ఉత్తర్వుపై రిట్ దరఖాస్తు

మద్రాసు, నవంబరు 21

స్మగ్లర్లు కోర్టులకువెళ్ళే హక్కును నిరోధిస్తూ రాష్ట్రపతి ఇటీవల జారీచేసిన ఉత్తర్వును సవాలుచేస్తూ పెట్టుకున్న రిట్ దరఖాస్తును మద్రాసు హైకోర్టు విచారణకు అనుమతించింది

తిరుచ్చిలోని జాకీ డీలర్ షాజుద్దీన్ రిట్ దరఖాస్తు పెట్టుకున్నారు.

వాతావరణం

మద్రాసు, నవంబరు 21

ఆంధ్ర కోస్తా ప్రాంతంలో విస్తారంగానూ, రాయలసీమలోనూ తెలంగాణాలోనూ చెదురుమదురుగానూ వర్షాలు పడ్డాయి

ఒంగోలులో 8 సెంటీమీటరు, కాకినాడలో 3 సెం మచిలీపట్నం ఆరోగ్యవరం (మదనపల్లి) కర్నూలు పట్టణాల్లో 2 సెంటీమీటర్ల కొన్నన వర్షం పడింది.

28 వ తేదీ ఉదయంలోగా ఆంధ్రకోస్తా ప్రాంతంలో విస్తారంగానూ, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల్లో చెదురుమదురుగాను వర్షాలుపడే అవకాశాలున్నాయని ఇక్కడి వాతావరణ కేంద్రం ప్రకటించింది.

హంగరీ ప్రధానికి ఘన స్వాగతం

న్యూఢిల్లీ, నవంబరు 21

హంగరీ ప్రధాని జెనోపాక్‌కూ, ఆయన సహధర్మచారిణికూ నేడు ఇక్కడ ఘన స్వాగతం లభించింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆహ్వానంపై వీరు మన దేశంలో అయిదురోజుల అధికార పర్యటన నిమిత్తం వచ్చారు

విమానాశ్రయంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఆమె మంత్రివర్గసహచరులు పాక్ దంపతులకు స్వాగతం చెప్పారు.

ఉభయ దేశాలమధ్య పర్యటోముఖ సహకారానికిగల అవకాశాలను ప్రధాని శ్రీమతి గాంధీతోనూ, ఇతర భారతనాయకులతో చర్చిస్తానని పాక్ అన్నారు

రెండుదేశాలూ చాలా దూరం వున్నప్పటికీ వివిధ సమస్యలమధ్య భావ సారూప్యత సన్నిహితత్వం కలదని పాక్ వివరించాడు.

అసియన్ సమిష్టి భద్రతకు ఇరాన్ తోడ్పాటు

మాస్కో, నవంబర్ 21

అర్థిక సహకారాన్ని విస్తరించి రెండు దేశాల్లో సంయుక్త వర్తకాలు నిర్మాణాన్ని చేపట్టాలని ఇరాన్, సోవియట్ యూనియన్ నిర్ణయించాయి.

ఇరాన్‌రాజు షా మహమద్ రెజా పహ్లావీ ఇక్కడ రెండురోజుల పర్యటనముగించుకుని వెళ్ళినఅనంతరంగతరాత్రిసంయుక్త ప్రకటన విడుదల చేశారు. రెండుదేశాల సంయుక్త సంఘాలు త్వరలో ఏర్పరచబడతాయి, పశ్చిమాసియా, పర్షియా సింధుశాఖ, ఆసియాసమిష్టి భద్రతసమస్యలపై తర్పణలు జరిగాయని ప్రకటన తెలిపింది

"ఆసియా దేశాలన్నిటి సంయుక్తకృషి ప్రాతిపదికగా ఆసియా సమిష్టి భద్రతకు యత్నాలను తీవ్రతరం చేయవలసిందిగా నున్న విషయానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడింది" సమిష్టి భద్రత ప్రతిపాదనకు గతంలో ఇరాన్ తోడ్పాటు ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే

పర్షియా సింధుశాఖ దేశాలు ఐ. రా. స. నిబంధనావళికి అనుగుణంగా తమ సమస్యలు తామే పరిష్కరించుకోవాలని సోవియట్ - ఇరాన్‌లు పునరుద్ఘాటించాయి అలాగే ఇరాన్ - ఇరాక్‌ల పరిహద్దు సమస్యగురించి సంయుక్త ప్రకటనలో ప్రస్తావన లేదు ఈ సమస్యను సంప్రదింపులద్వారా పరిష్కరించాలని రెండు దేశాల నాయకులు తమ ప్రసంగాలలో తెలిపారు

పశ్చిమాసియాకు సంబంధించి తెహరాన్ మహాసభ వెంటనే జరపాలని సంయుక్త ప్రకటన కోరింది. పాలస్తీనా అరబ్‌ల హక్కులను అంగీకరించింది

కోతి విధించిన కర్ఫ్యూ

బ్రోచ్ (గుజరాత్) నవంబరు 21

బ్రోచ్ పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో ఒక కోతి కర్ఫ్యూ విధించింది

ఒక కోతి రౌడీతనంవల్ల కాము గతవారం రోజులుగా బయటికి రావటం లేదని పట్టణంలోని పుర్జారోడ్, వెంకర్‌పూర్, మొహమ్మద్‌పూర్ వాడ ప్రజలు చెపుతున్నారు.

ఈ కోతి ఎవరికీ కనిపించకుండా చాలా అనువైనచోట దాక్కొని ప్రమత్తంగా వెళ్ళే వారిపైనను, రిక్షాలు, టాంగాలలో వెళ్ళేవారిపైనను, ఇంటి గుమ్మంవద్ద కాలక్షేపంచేసే వారిపైనను అకస్మాత్తుగా దూకి గాయపరిచి వెళ్ళిపోతుంది స్థానిక మనీషులు ప్రార్థనలను చేసుకుంటున్న భక్తులపై కూడా ఇది దాడి చేసింది

ఈ కోతి కొడుతుండుటకు, చేతి దెబ్బలకు లొంగితవరకు గాయపడిన 20 మంది ఆసుపత్రిలో చికిత్స పొందారు. నిన్న ఒకరిని కాలుపైన కాటువేసి మరొకరిని చేతితో పీకిపెట్టి గాయపరచింది

ఈ కోతి నుండి తమను రక్షించాలని ప్రజలు అధికారులకు మొర పెట్టుకుంటున్నారు.

అళ్లగడ్డలో 72 పాకలు దగ్ధం

కర్నూలు నవంబరు 21

కర్నూలు జిల్లా అళ్లగడ్డలో ఈనెల 15 న 'అంతర్ మంతర్' కాలనీ లో ఒక కొట్టమునకు నిప్పంటగుకొంది గాలితోడుగా వీస్తున్నందున మంటలు వ్యాపించి మొత్తం కాలని బూడిద పాలయింది. ఈ కాలనీలో చేతివృత్తులవారు, హమాలీలు, వ్యవసాయ కార్మికులు నివసిస్తున్నారు ప్రమాదము జరిగినప్పుడు కాలనీలో నీరు లేనందువల్ల వీరి మొత్తం ఆస్తి దగ్ధమయి, నిరాశ్రయులయ్యారు.

"నిబంధనల మేరకు పని" ఉద్యమం ప్రారంభం నేడే

రాష్ట్ర వ్యాపితంగా ఆర్.టి.సి. కార్మికులచే

హైదరాబాదు, నవంబరు 21

ఈ నెల 22 నుంచి నాలుగు రోజులపాటు ఏ.పి ఎస్. ఆర్. టి. సి. కార్మికులురాష్ట్ర వ్యాపితంగా నిబంధనల మేరకు పని ఉద్యమం నిర్వహిస్తారని యూనియన్ అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ పి రంగారావు నేడొక ప్రకటనలో వెల్లడించారు

అదనపు ఎక్స్‌ప్రెసియా చెల్లింపుదారికి, కడువు భత్యం పెంచడానికి విరాళ రిస్తున్న యాజమాన్యం మొండివైఖరికి అనేక అపరిష్కృత సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేస్తున్న ధోరణి ఎత్తుగడలకు నిరసనగా కార్మికులు ఆందోళన ప్రారంభిస్తున్నారని వారు వివరించారు

ఇటీవల కాచీగూడెంలో జరిగిన ఎ.పి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ 10 వ మహాసభ నిబంధనల మేరకు పని ఆందోళన నిర్ణయాన్ని ఆమోదించిందని తెలిపారు

నిబంధనలమేరకు ఆందోళన సందర్భంగా ఆరోగ్యాలను ప్రజలు సానుభూతితో సహించాలని వారు విజ్ఞప్తి చేశారు.

బోనస్ కమిటీ నివేదిక పరిశీలన

న్యూఢిల్లీ, నవంబరు 21

బోనస్ సమీక్ష కమిటి నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ధానిపై ఇంకా నిర్ణయం తీసుకొనలేదని కార్మికమంత్రి శ్రీ రమానాథరెడ్డి నేడు లోక్‌సభలో వెల్లడించారు

ఉద్యోగ ప్రతినిధులతో కానీ, ట్రేడ్ యూనియన్ నాయకులతో గానీ తర్పించే ప్రతిపాదన ఏదీ ప్రస్తుతానికి మాత్రంలేదని తెలిపారు.

ఎలెక్ట్రానిక్ కమిషన్ ఆఫీసు మార్పు

న్యూఢిల్లీ, నవంబరు 21

ఎలెక్ట్రానిక్ కమిషన్ ఆఫీసును బొంబాయినుంచి ఢిల్లీకిమార్చడానికి కేంద్రం నిర్ణయించింది

సి. ఐ. ఎ. కార్యకలాపాలపై లోక్‌సభలో ప్రశ్నల వర్షం

మంత్రి సమాధానంపట్ల సభ్యుల అసంతృప్తి

న్యూఢిల్లీ, నవంబరు 21 మూ అజాద్, ఎయిరంజన్‌దాస్ మున్షీ, వాయలార్‌రవి అసంతృప్తి ప్రకటించారు

సి. ఐ. ఎ. విషయాన్ని వాషింగ్టన్‌లోని భారత రాయబారి కార్యాలయం లేవనెత్తగా భారత్‌కు అలాంటి దేమీలేదని అమెరికా ఇచ్చిన హామీని మాత్రమే మంత్రి చెప్తున్నారని వారు విరసించారు

భారత్ వాయువులలో తర్పలలో ఏదళలో సి ఐ ఎ. విషయం లేవనెత్తారని శ్రీ ఆర్ ఎన్ పాండే (కాం) అడిగారు దీనిలో అలెండే ప్రభుత్వాన్ని కూలదోయడంలో, ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని మట్టుపెట్టడానికి ప్రపంచమంతటా కుట్రలలో సి ఐ ఎ పాత్ర ఉందని వాషింగ్టన్‌నుండి వచ్చిన వార్తలపై కిసింగర్ వ్యాఖ్యానం ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు.

భారత ప్రభుత్వానికి చెప్పిన విషయాలను కిసింగర్ తిరిగివెళ్ళేముందు పత్రికా గోష్ఠిలో చెప్పారని మంత్రి దాస్ అన్నారు దీనికొక సభలో కల్లోలం చెలరేగింది. పత్యు అనుబంధ ప్రశ్నలవర్షం కురిపించారు. అమెరికా సమాధానంతో భారతప్రభుత్వం సంతృప్తి చెందిందా? అని వజపుడు కాంగ్రెస్ సభ్యులు లేచి అడిగారు. "సి. ఐ. ఎ కార్యకలాపాలు ప్రపంచమంతటాఉన్నాయి కదా? ప్రభుత్వానికి ఆ విషయం తెలీదా? అని మరో సభ్యుడు అడిగాడు

"సి ఐ ఎ మన దేశంలో కార్యకలాపాలను ఉధృతం చేసింది అది ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, బెంగుళూరులలో పని చేస్తోందా" అని కోత్తర్మయిదాసు(మార్క్సిస్టు) అన్నారు

వరల్డ్ ఎకానమీ అప్ యూత్ ముసుగులో సి ఐ ఎ తన కార్యకలాపాలు సాగిస్తోందని ఎయిరంజన్‌దాస్‌మున్షీ అన్నారు.

హోంమంత్రి సమాధానం

సి. ఐ. ఎ కార్యకలాపాలపై తర్పలేవనెత్తిన శ్రీ ఇమీజాద్రహమాన్ తో పాటు భగవత్ ఝా, ఎ కార్యకలాపాలపై తర్పలేవనెత్తిన శ్రీ ఆజాద్, ఎయిరంజన్‌దాస్ మున్షీ, వాయలార్‌రవి అసంతృప్తి ప్రకటించారు

సి. ఐ. ఎ విషయాన్ని వాషింగ్టన్‌లోని భారత రాయబారి కార్యాలయం లేవనెత్తగా భారత్‌కు అలాంటి దేమీలేదని అమెరికా ఇచ్చిన హామీని మాత్రమే మంత్రి చెప్తున్నారని వారు విరసించారు

భారత్ వాయువులలో తర్పలలో ఏదళలో సి ఐ ఎ. విషయం లేవనెత్తారని శ్రీ ఆర్ ఎన్ పాండే (కాం) అడిగారు దీనిలో అలెండే ప్రభుత్వాన్ని కూలదోయడంలో, ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని మట్టుపెట్టడానికి ప్రపంచమంతటా కుట్రలలో సి ఐ ఎ పాత్ర ఉందని వాషింగ్టన్‌నుండి వచ్చిన వార్తలపై కిసింగర్ వ్యాఖ్యానం ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు.

భారత ప్రభుత్వానికి చెప్పిన విషయాలను కిసింగర్ తిరిగివెళ్ళేముందు పత్రికా గోష్ఠిలో చెప్పారని మంత్రి దాస్ అన్నారు దీనికొక సభలో కల్లోలం చెలరేగింది. పత్యు అనుబంధ ప్రశ్నలవర్షం కురిపించారు. అమెరికా సమాధానంతో భారతప్రభుత్వం సంతృప్తి చెందిందా? అని వజపుడు కాంగ్రెస్ సభ్యులు లేచి అడిగారు. "సి. ఐ. ఎ కార్యకలాపాలు ప్రపంచమంతటాఉన్నాయి కదా? ప్రభుత్వానికి ఆ విషయం తెలీదా? అని మరో సభ్యుడు అడిగాడు

"సి ఐ ఎ మన దేశంలో కార్యకలాపాలను ఉధృతం చేసింది అది ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, బెంగుళూరులలో పని చేస్తోందా" అని కోత్తర్మయిదాసు(మార్క్సిస్టు) అన్నారు

వరల్డ్ ఎకానమీ అప్ యూత్ ముసుగులో సి ఐ ఎ తన కార్యకలాపాలు సాగిస్తోందని ఎయిరంజన్‌దాస్‌మున్షీ అన్నారు.

పనితాలోకానికి నమస్కారములు

ఎలిఎమ్ వారి వర్ణచిత్రం "నోము" లో నటించి మీ అందరి ఆదరాభిమానాలకు పాత్రురాలనయ్యాను!

ఇంతటి మహదవకాశమిచ్చిన నిర్మాతలకు "నోము" చిత్రం పదే పదే చూచి ప్రశంసించిన ప్రేక్షక లోకానికి నాకృతజ్ఞతాభివందనములు.

ఇట్లు
మీ
చంద్రకళ

విశాలాంధ్ర

1974 నవంబరు 22 శుక్రవారం

రైల్వే కార్మికులపై పగ సాధింపు చర్యలు

అనేక ఆరోపణలతో ఇంకా కోర్టుల్లో విచారించబడుతున్న రైల్వే కార్మికుల సంఖ్య తెలుపవలసిందిగా కమ్యూనిస్టుపక్ష నాయకులు ఇంద్రజిత్ గుప్తా లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రి తగు సమాధానం యివ్వకపోవడం క్షంతవ్యం కాని విషయం.

రైల్వే కార్మికులపై పగ సాధింపు వైఖరి అవలంబించడంలేదని ప్రధాని మొదలు రైల్వే మంత్రివర్యులవరకు ఒక వైపున ప్రకటనలు చేస్తున్నారు కాని మరోవైపు అట్టి తర్యలను రైల్వే బోర్డు కొనసాగించుతున్నదని చెప్పడానికి అనేక ఉదాహరణలున్నాయి. ఇంతలో రాజకీయ విచక్షణ కూడా చూపబడుతూందటం మరింత దారుణ విషయం. ఇంకా వేలాది కార్మికులు బర్తరఫ్, సస్పెన్షన్, రివర్షన్, ట్రాన్స్‌ఫర్, కోర్టు కేసులు తదితర అనేక నిర్బంధ విధానాలకు గురిచేయబడుతున్నారు.

పార్లమెంటు లోపల, వెలుపల ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ, ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడకుండా కార్మికులను అణచివేసే విధానాన్ని కొనసాగించుతున్నందుకు నిరసనగానే అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఇండియన్ రైల్వే వర్కర్సు ఫెడరేషన్‌ల ఆధ్వర్యాన నవంబరు 20 వ తేదీన పార్లమెంటు ఎదుట శ్రీ డాంగే, భూపేష్ గుప్తా ప్రభృతుల నాయకత్వాన 31 మంది పార్లమెంటు సభ్యులు ధర్నా జరిపారు. దేశమంతటా ఈ ధర్నా కార్యక్రమం జరిగింది

సమ్మె సందర్భంగా రైల్వే కార్మికులలో డిస్మిస్ చేయబడిన 16,700 మందిలో యింకా 4,700 మందిని తిరిగి తీసుకోలేదు. సుమారు 7వేల కేసులు యింకా రైల్వే కార్మికులపై కొనసాగించబడుతున్నాయి. ఈ డిస్‌మిసల్స్‌ను వెంటనే రద్దు చేసి, వారినందరిని పనిలోనికి తీసుకోవాలనీ; కార్మికులపై కేసులన్నీ ఎత్తివేయాలనీ, సమ్మెలో పాల్గొన్నందుకు శిక్షగా జరిపిన రివర్షన్‌లు, బదిలీలు రద్దు చేయాలనీ, తొలగించబడిన క్యాజువల్ కార్మికులనందరిని పనిలోనికి తీసుకోవాలనీ ఈ ధర్నా సందర్భంలో కార్మిక నాయకులు ఎలుగెత్తి చాటారు

అధిక ధరలకు, ద్రవ్యోల్బణానికి వేతన స్తంభన పరిష్కార మార్గం కాదనీ, అధిక లాభార్జనను, అక్రమార్జనను అరికట్టడానికి బదులు, అసలే నిజ వేతనాలు తరిగిపోయి దుర్భర పరిస్థితుల్లో ఉన్న కార్మికులపై మరింత భారం నెట్టడమేనని ఈ ధర్నా సందర్భంలో స్పష్టం చేయబడింది.

రైల్వేకార్మికులలోను మొత్తం కార్మికవర్గంలోను ఉన్న తీవ్ర అసంతృప్తిని ఈ ధర్నా కార్యక్రమం వెల్లడించుతూంది. దీనిని ప్రభుత్వం ఇప్పుడైనా గమనించి వారి కోర్కెలను ఆమోదించడానికి తక్షణం తగు చర్యలు తీసుకుంటుందని, ఆశిస్తున్నాం. రైల్వే కార్మికులు సమిష్ట్యాందోళనద్వారానే తమ కోర్కెలను సాధించుకోగలమన్న విషయాన్ని గుర్తించవలసిందిగా మా విజ్ఞప్తి.

అధిక ధరలకు ఎరువుల అమ్మకంపై విమర్శ: రాజ్యసభలో సావధాన తీర్మానం

న్యూఢిల్లీ, నవంబరు 20

పౌరవిల్వలను అధికధరలకు అమ్మడానికి అనుమతించిన కేంద్ర ఎరువుల పై జరిగి నేడు రాజ్యసభలో ఎరువుల ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు

గత అక్టోబరు సెషన్ ప్రారంభంలో కేంద్రం ఎరువుల ధరలను 55 నుంచి 95 శాతం మేరకు పెంచిన విషయం పాఠకులకు గుర్తు ఉండే వుంటుంది.

ఈ సమస్యపై నేడు రాజ్యసభలో జనసంఘ సభ్యులు సావధాన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు

పిండిశెట్టి సభ్యులు శ్రీ వీరేంద్ర పాటిల్ మాట్లాడుతూ కర్ణాటకలో పాలకపార్టీ ఎరువుల డీలర్లతో "బేరమాడి 59 లక్షల సరఫాలుచేసిందని ఆరోపించారు.

వ్యవసాయ శాఖ స్టేట్‌మంత్రి శ్రీ పంజాబీ తర్వాత సమాధానమిస్తూ పాత నిల్వలోని ఎరువుల అమ్మకం ధర సమస్యను రాష్ట్రప్రభుత్వాలే నిర్ణయించే వదిలివేయడం జరిగితమన్నారు.

వరసరావుపేటలో పుస్తక ప్రదర్శన

నర్సరావుపేట, నవంబరు 20

వరసరావుపేటలో గ్రాంథాలయం వారోత్సవాల సందర్భంగా నవంబరు 14 న ఏర్పాటు చేసిన సభకు యం యల్. ఎ. శ్రీ దొండేటి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు

శ్రీయుతులు చిర్రావూరు నాగభూషణరావు, డి. వి. శ్రీరామకుందమూర్తి గ్రంథాలయాల ప్రాముఖ్యతనుగూర్చి ఉపన్యసించారు. మునిసిపల్ కమీషనరు శ్రీ వి. వెంకటేశ్వర పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. శ్రీ బొగ్గరం తుంద్రమౌళి పత్రికావిష్కరణ గావించారు

గ్రాంథాలైబ్రేరియన్ శ్రీ అళ్ళ రామయ్య వందనసమర్పణ చేశారు.

అధిక ధరలకు నిరసనగా సభ

రామన్నపేట, నవంబరు 18

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకా నర్లెళ్ళ గ్రామంలో స్థానిక యువజన సమాజ్య ఆధ్వర్యాన యిటీవల 300 మందితో అధికధరలకు నిరసనగా ప్రదర్శన జరిగింది ప్రదర్శనకు తాలూకా యువజన సమాజ్య కార్యదర్శి శ్రీ కె నర్సయ్య, స్థానిక యువజన నాయకులు శ్రీ ఎ కొండల్ రెడ్డి, శ్రీ మల్లయ్య నాయకత్వం వహించారు.

ప్రదర్శన యువజన జండాలతో, దప్పుడాయిద్యాలతో గ్రామ చావిడి వద్దకు చేరింది. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఎ కొండల్ రెడ్డి అధ్యక్షత వహించారు

తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ జి. యాదగిరిరెడ్డి తాలూకాలోని కరువు పరిస్థితులను వివరించి, గుత్తపెట్టుబడిదారులు, భూస్వాములు నడుకులను దాచి పేసి ధరలను ఎలా పెంచుతున్నారో తెలిపారు

శ్రీ కె నర్సయ్య మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు ప్రజలను సమీకరించి పోరాటాలు నిరపాలని అన్నారు. వందాయతీల, సమితులనరిపాలన చాలా అధ్వాన్నంగా వుందని, దాటిని పత్రికాముఖాన వద్దతితో ప్రభుత్వం నడిపించాలని చెప్పారు.

తర్వాత శ్రీ వి సోములు మాట్లాడుతూ ప్రభుత్వం కరువుపనులు కల్పించాలనీ, తాలూకాను కరువుప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎ మల్లయ్య వందన సమర్పణ చేశారు.

పాలడుగులో యువజన సమాజ్య జనరల్ బాడీ

పాలడుగు, నవంబరు 19

నల్లగొండ జిల్లా రామన్నపేట తాలూకా మూర్యేళ్ళ ఎరియా యువజన సమాజ్య జనరల్‌బాడీసమావేశం పాలడుగులో యీనెల 17 వ తేదీన శ్రీ కొప్పుల మదర్సన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ప్రదేశ్ యువజన సమాజ్య కార్యవర్గ సభ్యులు శ్రీ వి. సోములు, తాలూకా యువజన సమాజ్య కార్యదర్శి శ్రీ కె. నర్సయ్య తాలూకా పార్టీ నాయకులు శ్రీ వి. రాంరెడ్డి హాజరయ్యారు

సమావేశానికి 10 గ్రామాలనుండి 50 మందియువజనకార్యకర్తలు హాజరయ్యారు. శ్రీ కె నర్సయ్య యువజనసంఘ ఆశయాలను, ఉద్దేశాలను వివరించారు

శ్రీ వి సోములు ప్రసంగిస్తూ యువజన సమాజ్య కార్యక్రమాన్ని వివరించారు.

తాలూకాలో జనపరిరక్షణ రాజకీయ క్లాసు నడిపించాలని, 40 యువజన శాఖలను నిర్మించాలని, 3 వేల యువజన సభ్యత్వం చేర్పించాలని, శాఖలు వున్న గ్రామాలలో రాత్రి పాఠశాలలు పెట్టాలని, తాలూకాలో ఒక సాంస్కృతిక దళాన్ని నిర్మించాలని, గ్రామగ్రామాన యువజన కార్యాలయాలను నెలకొల్పాలని, 5 న్యూయేజ్ పత్రికలకు, 10 విశాలాంధ్ర దిన పత్రికలకు చందాలు చేర్పించాలని, తాలూకాలో పదిరోజులపాటు శాఖలు పెట్టాలని, నవంబరు ఆఖరి వారంలో తాలూకా యువ మహిళాసదస్సు జరపాలని, తాలూకాలో వున్న కరువు సమస్యలమీద ప్రదర్శనలు, సభలు జరపాలని తీర్మానించారు.

భూస్వాముల, పట్వారీల దౌర్జన్యాలకు నిరసనగా సభలు

కామారెడ్డి తాలూకాలో

కామారెడ్డి, నవంబరు 20

గ్రామాలలోని పేద ప్రజలపై భూస్వాములు, పటేల్ పట్వారీలు జరుపుతున్న దౌర్జన్యాలకు నిరసనగా కామారెడ్డి తాలూకా లోని ఎల్లు గ్రామాలలో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన జరిగిన సభలు ఇటీవల జరిగాయి.

బొంపల్లిలో

బొంపల్లిలో ఈ నెల 13 న జరిగిన బహిరంగసభకు శ్రీ పోచయ్య అధ్యక్షత వహించారు. సభకు 600 మంది ప్రజలు హాజరయ్యారు. గ్రామాలలో పేదప్రజలపై భూస్వాములు, పటేల్ పట్వారీలు జరుపుతున్న దౌర్జన్యాలను శ్రీ బాలయ్య తీవ్రంగా ఖండించారు

సభ అనంతరం ఎ శ్రీనివాస్ బుర్రకథ దళం ఎల్నాటియుద్ధం బుర్రకథ, గొల్ల సుద్దులు చెప్పారు.

పౌందూర్తిలో

పౌందూర్తిలో ఈ నెల 12 వ తేదీన శ్రీ టి రామయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది సభకు 500 మంది హాజరయ్యారు నిజామాబాద్ జిల్లా కమ్యూనిస్టు సమితి నాయకులు శ్రీ టి రామకృష్ణ కామారెడ్డి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఉమాశంకర్‌లు భూస్వాముల దౌర్జన్యాలను ఖండిస్తూ ప్రసంగించారు రైతు సంఘ కార్యదర్శి శ్రీ యస్ అంజయ్య రైతుల సమస్యలపై ప్రసంగించారు

సభ అనంతరం శ్రీ ఎ శ్రీనివాస్ బుర్రకథ దళం చల్నాటియుద్ధం, గొల్ల సుద్దులు చెప్పబడ్డాయి



పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా పెరవలిలోనున్న "ది అజ్జరం మెటల్ వర్క్సు రోలింగు మిల్సు వర్కర్సు యూనియన్" తరపున శ్రీ పెసుమర్తి సుబ్బరాజు స్వయంగా తయారు చేసిన పార్టీ ఎంబ్లమ్‌ను జిల్లా కమ్యూనిస్టు పార్టీ మహాసభ సందర్భములో కార్యదర్శి వి. మణ్యంగారికి బహూకరించుతున్న దృశ్యం.

ఆహారపంపిణీబాధ్యత ప్రభుత్వమే చేపట్టాలి

పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి 12 వ మహాసభ డిమాండ్

పాలకొల్లు, నవంబరు 19

మిగులు జిల్లాల్లో సైతం ఆహార ధాన్యాలకు, ఇతర నిత్య జీవితావసర వస్తువులకు ప్రజలు కటకటలాడవలసినప్రభుత్వ అవకతవక విధానాలను నిశితంగా అందించుతూ, సంవత్సరం పొడుగునా ప్రతి గ్రామానికి అన్ని జీవితావసర వస్తువులను చౌకగా సరఫరా చేయడానికి ప్రభుత్వమే పంపిణీ బాధ్యత వహించాలని పశ్చిమ గోదావరిజిల్లా 12 వ కమ్యూనిస్టు మహాసభ డిమాండు చేసింది పరిస్థితి మెరుగు కాకుండే ప్రజల ప్రతిఘటనకు, క్రోధానికి ప్రభుత్వం గురికాక తప్పదని మహాసభ హెచ్చరించింది

ఈ నెల 15, 16, 17 తేదీలలో యిక్కడ జరిగిన మహాసభ దిగ్విజయంగా జరిగింది. మహాసభ జరిగే ప్రదేశానికి వెళ్ళే ప్రధాన వీధులన్నీఎర్రజండాలతో,తోరణాలతో అత్యద్భుతంగా అలంకరించారు. జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరైన అమరజీవుడు కామ్రేడ్ ప్రేరేప మృత్యుంజయుడు పేర ప్రధాన ద్వారం నిర్మించారు. అదేవిధంగా అమరజీవుడు సదాశివ సుబ్బారావు పేర ఇటీవల అకాల మృతిచెందిన పట్టణ కమ్యూనిస్టునాయకుడుకామ్రేడ్ బళ్ళపేళ్ళభద్రరావు పేరిట వేర్వేరుద్వారాలు నెలకొల్పారు. ప్రతినిధులకు, నాయకులకు స్వాగతం తెలిపే బ్యానర్లు అనేకచోట్ల కట్టారు.

మార్క్సిస్టుపార్టీకి ఒకప్పుడు బలమైన కేంద్రంగా భావించబడిన నర్సాపురం తాలూకాలో,పాలకొల్లుపట్టణంలోనే యీ మహాసభ జరగడం విశేషం మార్క్సిస్టుపార్టీ అమలు పరించిన అతివాద అవకాశవాద విధానాల పరిణామంగా జిల్లాలోను, ముఖ్యంగా ఈ తాలూకాలోను ఆ పార్టీ రాజకీయ పలుకుబడి,ప్రతిష్ఠ సన్నగిలిపోయాయి పర్యుయలో రాజకీయ, సిద్ధాంత గందరగోళం వ్యాపించింది అనేక కేంద్రాలలో వారి అనుయాయులు భారత కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాలపై వుత్కర్షించబడుతున్నారు.

ఇట్టి పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ అనుసరించిన సరైన రాజకీయ సందానాలను నిరంతర ప్రజాందోళన, ప్రజా పోరాటాలను పదునుగా అనేక విజయాలు సాధించిన ఉత్సాహ పూరిత వాతావరణంలో పాలకొల్లులో ఈ మహాసభ ప్రారంభమైంది

ప్రతినిధులు

మహాసభకు వివిధ పోరాటాలలో పాల్గొన్న యువజన, మహిళ, రైతు, వ్యవసాయ కార్మిక,గిరిజన గ్రామీణప్రజలకుప్రాతినిధ్యం వహించే 280 మంది ప్రతినిధులు వచ్చారు జిల్లాలో సుమారు 4000 ఎకరాల బంజరుభూమిని పాదిందరంలో జరిగిన అనేక పోరాటాలలో పాల్గొన్నవారు, గిరిజన భూముల పోరాటంలో పాల్గొన్నవారు, అహోరాత్రోళనలో, దొంగతిల్లిన నెలికితన ఉద్యమాల్లోముందుశ్రేణిలోనిలబడినవారుప్రతినిధులలో ఉన్నారు. గిరిజన ప్రాంతాలలో పార్టీ నడిపిన పోరాటాలకు చిహ్నంగా ఈ మహాసభకు 50 మంది గిరిజనులు ఇదివరకు ఎన్నడూలేని విధంగా, ప్రతినిధులుగా వచ్చి పాల్గొనడం విశేషం. పార్టీ నాయకత్వంలో సగంకాలం వ్యవసాయ కార్మికవర్గం నుండి రావడం తద్వారా పార్టీ వర్గ స్వభావంలో వచ్చిన గణనీయమైన మార్పు మహాసభ

అరుణ పతాకావిష్కరణ

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ సంకు ఆప్పారావు ఎర్ర జండాను ఎగురవేసి గ్రామికలోకం అరుణ పతాకాన్ని సర్వత్రా అధికారంలోకి తెచ్చుటకై సాగిస్తూవున్న వీరోచిత పోరాటాలను, త్యాగాలను ప్రతినిధుల దృష్టికి తెచ్చారు.

మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించడానికై కామ్రేడ్స్ పి.వి సారథి కె వీరమాదన్ వి. వెంకటనారాయణలనుఅధ్యక్షవర్గంగాను జిల్లా కార్యవర్గాన్ని సారథ్యసంఘంగానూ, శ్రీయుతులు ఏ కృష్ణంరాజు, హరనాథ్ మాధవరెడ్డిని అధ్యక్షతలకమిటీలనూమహాసభ నియమించింది

సంతాప తీర్మానాలు

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు అమరవీరులు ఉల్‌బ్రిక్ట్, పాబ్లో నెరూడా, అలండేలకు; భారత కమ్యూనిస్టు ఉద్యమ, కార్మిక కోద్యమ నాయకులు శ్రీయుతులుసరిక్‌లూందా,బాలదండాయుధం, మద్దుకూరి చంద్రం, మార్క్సిస్టు నాయకులు హరికృష్ణ కొనార్కు, రాష్ట్ర కమ్యూనిస్టు

రాష్ట్రమహాసభకు బస్సు

మహాసభకు పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ప్రత్యేక బస్సు బయలుదేరుతుంది

ఈ బస్సు 28 వ తేదీ ఉదయం గం. 10-30 లకు ఏలూరు పార్టీ ఆఫీసునుంచి బయలుదేరును ఈ బస్సు తిరిగి మధ్యాహ్నం గం 1-00 లకు తణుకు పార్టీ ఆఫీసునుంచి బయలుదేరి విశాఖపట్టణం చేరును. టిక్కెట్టు మొత్తం రు. 40-00 అతో ప్రతినిధులు పైన సూచించిన రెండు స్థలాలకు ముందుగానే హాజరుకావాలని తెలియజేస్తున్నాం

ఉద్యమ కార్యకర్తలు శ్రీయుతులు దాదాపాస్కర్‌రావు, తులసాని, విజయలక్ష్మి పగో జిల్లాకమ్యూనిస్టుఉద్యమకార్యకర్తలు శ్రీయుతులు బాపిరాజు, గన్నవరపు పేరయ్య, బూరుగుపల్లి అచ్యుతరామయ్య, వీరభద్రరావు, కామరాజు, అచ్యుతయాదులు రామపక్ష రాజకీయవేత్తలు శ్రీయుతులు మోహన్ కుమారమంగళం, వి కె. కృష్ణమీనన్, కరాకాడుకు బలరాజ్ సహనీల్ మృతికి సంతాపం తెలియచేస్తూ శ్రీ ఎ. పశ్యేశ్వర్‌రావు ప్రవేశపెట్టిన తీర్మానాలను ఆమోదించారు. రెండు నిమిషాల మౌనం పాటించి ప్రతినిధులు తమ శ్రద్ధాంజలి ఘటించారు

శ్రీ గిరిప్రసాద్ రాజకీయ నివేదిక

ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ గిరిప్రసాద్ అంతర్జాతీయ,జాతీయ రాజకీయ పరిస్థితులను సమీక్షిస్తూ ప్రపంచ పరిణామగతిని నిర్ణయిస్తూన్నాయనీ, ఈపోటీలో సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానం క్రమ క్రమంగా క్షీణిస్తూవున్నదనీ నిరూపించారు. చైనా కమ్యూనిస్టు పార్టీ మావో నాయకత్వాన మార్క్సిస్టు సిద్ధాంతం-అనుభవాలకు తిలోదకాలు ఇచ్చి అభివృద్ధి శక్తులకు, పోషిస్తు శక్తులకు కలిగించే అవకాశాలను స్పష్టీకరించారు భారతదేశంలో మితవాద మతవాద, ప్రజాస్వామ్య ప్రతిఘాత వర్గాలు కలిసి రాజకీయ అధికారం చేజిక్కించుకునే ప్రయత్నాలను, కుట్రలను, విప్లవ ప్రతిఘాత తర్యలను బహిర్గతంచేస్తూ వారికి మనదేశ మార్క్సిస్టు పార్టీ చేతులు కల్పిదాన్ని ఖండించారు

కమ్యూనిస్టుపార్టీ,ఇతర పురోగామి శక్తులలో కలిసి ఐక్యత - పోరాటాల వ్యూహంలోని ఎత్తుగడ ద్వారా ప్రతిపక్ష శక్తులను ప్రతిఘటిస్తూ వున్న విధానాన్ని కార్యకలాపాలను సమర్థించారు

అక్టింగ్ కార్యదర్శి శ్రీ మణ,ం జిల్లా పార్టీ గత మూడు సంవత్సరాల్లో సాగించిన నిర్మాణ - కార్యకలాపాల నివేదికను మహాసభకు సమర్పించారు

నిర్మాణ కార్యకలాపాల నివేదిక

శ్రీ మన్యం నివేదికను వివరిస్తూ జిల్లాలో పార్టీ నిర్వహిస్తూవున్న కార్యకలాపాలవల్లనూ పోరాటాలవల్లనూ క్రమక్రమంగా పర లోములుంగా వివిధ శాఖలకాలో వృద్ధిచెందుతూన్నసభ్యత్వాన్ని,నిర్మాణాన్ని, ప్రజాసమీకరణ శక్తిని, ప్రజా సంబంధాలను, గ్రామిక రంగంలో కార్యక్రమాల ఉధృతిని, విస్తరణను, సాధించిన విజయాలను పేర్కొన్నారు. 1958లో ఉమ్మడి పార్టీ చీరకముందుజిల్లాలో 3338 సభ్యత్వం 280 యూనిట్లు ఉంటే ఈనాడు 4545 సభ్యత్వం 351 శాఖలు కల్గిఉంది మార్క్సిస్టుపార్టీ తన అవకాశవాద రాజకీయాలవల్ల, చేతవ్యాపిత పోరాటాలు నిర్వహించలేక మితవాద శక్తులను వరించి తన జిల్లాలో సహకార క్రమంగా తగ్గిపోతున్నదనీ దిగజారడాన్ని వివరించారు

జిల్లాలో మన పార్టీ ప్రధాన రాజకీయ శక్తిగా వెలిసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తూన్నవన్నారు.

జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు జానపనాయుడు, శ్రీ వంకా సత్యనారాయణ జిల్లా రాజకీయ పరిస్థితిని, వివిధ రాజకీయ పార్టీల శక్తుల కార్యకలాపాలను, రాజకీయ వేత్తలు ఈ తదనంగంలో చేస్తూ వున్న ఎత్తుగడను, నిర్వహిస్తూ వున్న భూమికలను మహాసభకు వివరించారు.

శ్రీ కె భీమరాజు కార్మికరంగం గురించి వివరించారు ఇస్తూ పార్టీ సాధించిన విజయాలను నిరాహారదీక్షను చేశారు.

విశాలాంధ్ర సంపాదకవర్గ సభ్యులు శ్రీ వరకాల పట్టాభిరామారావు జిల్లాలో పార్టీ సాధించిన అభివృద్ధికి అభినందనలు తెలుపుతూ ప్రధాన రాజకీయ శక్తిగా రూపొందగలదన్న ఆశాభావాన్ని వ్యక్తీకరిస్తూ తన సందేశాన్ని వినిపించారు

తీర్మానాలు

పోలవరం తాలూకాలో గిరిజన భూములను అక్రమ మార్గాల్లో వెలవలి తాడు అపహరించి వలసాయాన్ని అనుభవిస్తూ స్థానిక పేదలను, గిరిజనులను నానాబాధలకు గురిచేస్తూ వారి ఉపాధిని భగ్నంచేసినందుకు ప్రభుత్వం ఆ అక్రమణ దాటులపై తక్షణ తర్యలు తీసుకుని భూములను గిరిజనులకు తిరిగి దక్కుటకు సర్వవలిచిందిగామహాసభ తీర్మానించింది.

కాలేటి ప్రాంతపు 40 వేల ఎకరాల అన్ సర్వే భూములను పేద వ్యవసాయక లకు పంచాలని, 10 కోట్ల రూపాయల మొత్తంతో ఏర్పడబోతున్న ప్రాంతీయ అభివృద్ధి మండలి ఈ ప్రజలకు సహాయపడాలని, ఇందులో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ప్రాతినిధ్యం యివ్వడంద్వారా పథకాలు సక్రమంగా నిర్వహించబడుతుతని తీర్మానించింది.

గ్రామాలలో హరిజనులపై జరుగుతూవున్న హింసాకాండను అరికట్టాలని, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని పెంచిన ధరలవ్యవస్థకు సవరించాలనికోరింది ఇంకా జిల్లాలోని అనేక ప్రజా సమస్యలపై తీర్మానాలు ఆమోదింపబడ్డాయి.

నిర్మాణ లక్ష్యాలు

జిల్లాలో పార్టీ సభ్యత్వాన్ని రెట్టింపు చేయాలని, 150 శాఖలను అదనంగా నిర్మించాలని, 200 విశాలాంధ్ర పత్రికలను అదనంగా తెప్పించాలని, 1500మందిని అనపేదరిక శిబిరాలలో చేర్చుటకు, రు 2 లక్షల రూపాయల పార్టీ నిధి వసూలు చేయుటకు మహాసభ నిర్ణయించింది రాజకీయ అర్యయన తరగతులను నిర్వహించడానికి, విజయవాడలో భారత కమ్యూనిస్టు పార్టీ పదవ మహాసభ పందేశాన్ని 600 గ్రామాలలో వివరించడానికి, మహాసభను పురస్కరించుకొని పార్టీ నిర్మాణాన్ని, ప్రజా సంఘాల నిర్మాణాన్ని మెరుగుపరచి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రధాన రాజకీయ శక్తిగా రూపొందించుటకు మహాసభ తన ధ్యేయ సంకల్పాన్ని వ్యక్తం చేసింది మహాసభ తుర్పల్లో 60 మంది ప్రతినిధులుపాల్గొన్నారు

నూతన కార్యవర్గం

71 మంది సభ్యులుగల జిల్లాసమితిని మహాసభ నిర్ణయించింది ఇందులో ముగ్గురు మహిళలు 15 మందిలో కార్యవర్గం, రాష్ట్ర మహాసభకు 61 మంది ప్రతినిధులు, 12 మంది సౌహార్ద ప్రతినిధులు ఎన్నికైరి

శ్రీయుతులు ఇందుకూరిసుబ్బరాజు కార్యదర్శిగా, మన్యం, సర్వేశ్వరరావులు సహాయ కార్యదర్శులుగా, మరి 12 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి ఈ మహాసభ ప్రతినిధులకు భోజన వసతి వగైరా ఏర్పాటును చేసి ప్రతినిధుల మన్ననలను పొందింది

ఉత్తేజకరమైన ప్రదర్శన

మహాసభ అనంతరం నాలుగువందల మంది రెడ్ షర్టు వాలంటీర్లు, మూడు వందల మంది మహిళలు అగ్రగామిగా12 అరుణ పతాకాలు, రెపరెపలాడుతూ బలంగా కమ్యూనిస్టు కార్యకర్తలు, ప్రజాసంఘాల కార్యకర్తలు, ప్రతినిధులు, వివిధ ప్రాంతాల పార్టీ అభిమానులు వ్యవసాయ కార్మికులు వాల్గు వేలమంది ఎర్ర జండాలు చేబట్టి మహా ప్రవాహంలా తరలి వచ్చిన ప్రధాన వీధులగుండా ఊరేగి, దిన దిన ప్రవర్ధమానమవుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ శక్తిని ప్రదర్శించారు. మార్క్సిస్టు పార్టీ సభ్యులు విస్తుపోయారు పట్టణ ప్రజలు వివిధవర్గాలు ఈ ప్రజా సమీకరణను ఆశ్చర్యంతో కీర్తించారు

తరువాత జరిగిన బహిరంగసభకు శ్రీ మన్యం అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పేరుములపల్లి శ్రీకృష్ణ,గిరిప్రసాద్ వంకా, తదితర నాయకులు ఉపన్యసించారు

తణుకు నర్సాపురం ప్రజానాట్యమండలిగాన అచేతనాశయనబేరి యుగసంధి,ప్రదర్శించబడినవి.

మహాధర్నా

రాజకోట్, నవంబరు 21

గుజరాత్ రాష్ట్రం జూనాఘడ్ జిల్లా ప్రేమపూర్ గ్రామంలో ఒక వ్యాపారి తన వద్దగల పేరుకుపోయిన ఎరువుగుర్రపు దొంగతనం మోసం దానిని దిగుమతి చేయుటానికి మరుగుచున్న సూనెలో వారి చేతులు పెట్టించాడు

పలితంగా వారి చేతులు సూనెలో కాలి నిరుపయోగమైనాయి

వ్యాపారిని అతన యిద్దరు కొడుకులను, మనుమణ్ణి పోలీసులు అరెస్టు చేశారు

నసనకోటసర్పంచ్‌పై హత్యాప్రయత్నం

పరిటాల శ్రీరాములు ముఖ్యాచే

అనంతపురం, నవంబరు 21

అనంతపురంజిల్లా ధర్మవరం తాలూకా నసనకోట పంచాయతీ సర్పంచ్ సి. ముత్యాలప్పను చిత్తపరతయితల కార్యవర్గ సభ్యుడు పరిటాల శ్రీరాములు అతడి కొడుకు దారికాచి యీ నెల 11 వ తేదీ ఉదయం కుడికాలు, కుడిచెయ్యి రాళ్ళతో నలగగొట్టాడు.

గత పంచాయతీ ఎన్నికలలో శ్రీరాములు కుటుంబం వారు సర్పంచ్ కావడానికి తీవ్ర ప్రయత్నంచేశారు జీవుపెట్టి ఓటర్ల సుముత్తుకు పోయి నిర్వహించిన మెజారిటీ రాలేదు సి ముత్యాలప్ప సర్పంచ్ అయినారు ఈయనపై శ్రీరాములు అప్పటినుండి కన్నుగానే వున్నాడు. తర్వాత కొంత కాలానికి మెంబర్లను బలవంతాన తీసుకుపోయి రాజీనామా యివ్వమని పట్టుపట్టారు అదీ సాధ్యం కాలేదు అప్పటినుండి ఒంటరిగా అయితే లాభంలేదని సర్వశైలజ్ఞ స్నేహం సంపాదించి, ఆ ముసుగు తగిలించుకొన్నాడు చుట్టూ వున్న బందారు గ్రామాలలో వున్న రౌడీలను ప్రోగుచేసి గ్రామాలలో కొంగతనాలు, లూటీలుచేయడం, గొర్రెల మందల తోలుకపోయి వాటిని అమ్మివేయడం పరిపాటయింది తనకు తుందాలు యివ్వనివారిని, తన మాట వినని వారిని బెదరించడం కార్యక్రమమయింది. ప్రజాంతంగా వ్యవసాయం చేసుకుంటున్న రైతుల తోటల్లో తొరబడి యింజన్లు పగుల గొట్టడం, ఎత్తుకుపోయి వారి వ్యవసాయానికి ఇబ్బందులు కలుగచేయడం అతగాడికి వృత్తిగా తయారయింది. ఈ విషయాలపై ప్రభుత్వానికి అర్జీలు పెట్టి రైతులు తమ గోడు చెప్పుకున్నా పలితంగాప్రభుత్వం యింతవరకు 10 కేసులుపెట్టింది. ప్రజలను ఇంకా ఎక్కువ భీభత్సపరచి తమకు ఎదురు లేకుండాచేసుకోడానికిప్రయత్నిస్తున్నాడు వీన రైతులు దత 20 సంవత్సరాల క్రితంనుండి సాగుచేసుకొంటూ పట్టాపొందిన భూములు ఆక్రమించాడు తన మాట వినని వీదరైతు బత్తిని వెంకట్రాముడు కొన్న రెండు ఎకరాల వేడుసగ పీకివేయించాడు. ఇది యితర రైతులో తీవ్రమైన భయోత్పాతం కల్పించింది. ఈ ముఠా దుండగాలను ఎదుర్కొనాలి ప్రజలకు సహాయపడుతున్న శ్రీ వి ముత్యాలప్ప తన ప్రక్కనుండు గ్రామమైన పిచ్చిరెడ్డి కొట్టాలకు పోయి 11 వ తేదీ ఉదయమే తిరిగి వస్తుండగా, మధ్యలో గుట్టవద్ద దాగికాచి శ్రీరాములు రౌడీలు కర్రెలతోను, రాళ్ళతోను అయిన కాలు చేయి నలగిగొట్టి తలపై ఇండవేసినాడు కొద్దిలో దావు తప్పి బయటపడినాడు ఇండ మళ్ళీ తీసుకొనివేసేలోపల ముత్యాలప్పవుండవస్తున్న, బారెడ్డి గట్టిగా అరచగా, ప్రక్కపొలాల వాడు వస్తున్నారని, రౌడీలు పారిపోయారు. ముత్యాలప్పను అనంతపురం హాస్పిటల్‌లో చేర్చినారు. ఇంకా 3,4 నెలలకు గాని అయిన కోలుకోలేదు. నసనకోట చుట్టూవున్న 5, 6, గ్రామాలకు ప్రశాంతి నిర్వహించలేవు ఎప్పుడు యేమి చేస్తారో ఈ రౌడీలు అనే భయం నివరితంగావుంది. శ్రీరాములుపైన, రౌడీలపైన ప్రభుత్వం వెంటనే తర్యలు తీసుకొని గ్రామాలలో శాంతత నెలకొల్పవలసిందిగా కోరుతున్నారు.

శ్రీరాములుచేసే హింసాలు కృతిమంతదానికి ధర్మవరం పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తోడ్పాటుగూడా వుందని ప్రజలు చెప్పుకొంటున్నారు (వి. వి)

ప్రతిపక్ష సభ్యుల డిమాండ్‌కు మంత్రి అంగీకారం

మహారాష్ట్ర అసెంబ్లీలో

నాగపూర్, నవంబరు 20

ప్రాంతీయ భాష అయిన మరాఠీలోనాని, భారతీయ భాష అన హిందీలోగాని మాత్రమే ప్రసంగించాలని నేడు మహారాష్ట్ర శాసన సభలో ప్రతిపక్ష సభ్యులు చేసిన డిమాండ్‌ను రాష్ట్

లేఖలు

ఉన్నమాటంటే మార్క్సిస్టులకు ఉలుకెందుకు ?

మహాశయా,

నెవెంబరు 3 వ తేదీన అనవర్తిలో ఐ ఎన్ టి యు సి కంపెనీ వర్కర్స్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ వార్షిక సభకు అధ్యక్షత వహిస్తూ మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ జి. ఎస్. బాలాజీదాసు పరోక్షకారణాభామంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు మీద ప్రసంగిస్తూ "మంత్రి సుబ్బారావు పరోక్షకార ఉద్యమ లక్ష్యమైన 'సామాన్యుని' అభ్యుదయానికి అవిరళకృషి చేస్తున్నారని చోదాహరణంగా వివరించారు" అని నెవెంబరు 9 వ తేదీ సమాచారంలో వడింది

ఆ వార్తను ఉదహరిస్తూ 'మాటల్లోకూడా' అన్న హెడ్డింగుతో నెవెంబరు 24 వ తేదీ విశాలాంధ్రలో ఉటంకింపడం జరిగింది.

ఆ వార్తమీద బాలాజీదాసు అలా మంత్రి గారిని పొగడలేదని, పైగా కాంగ్రెసుని విమర్శించాడని స్థానిక సమాచారం పత్రికలో ఖండన ప్రకటిస్తూ విశాలాంధ్ర విలేకరి తనపై హీనమైన, నిరాధారమైన ప్రచారం చేస్తున్నారని వాపోయారు. అదే విధంగా వారి ప్రజాశక్తిపత్రికలో కూడా ఒక ఖండన వేశారు

ఎంతో ఆతురతగా అనునిత్యం తమ వార్తల కోసం తంగాడుగా వెతుక్కుని తడినే బాలాజీదాసు వెంటనే సమాచారం వార్తని ఖండించలేదు కేవలం విశాలాంధ్రలో పుటంకించిన మాత్రమే వారి పార్టీ పత్రికలోను, సమాచారంలోను ఖండించారు.

ఆ సభకి స్వయంగా హాజరైన సమాచారం ఎడిటర్ ఆ వార్త తప్పుగా పడిందని, అలా దాను అనలేదని తమ పత్రికలో ఇంత పరకు ప్రకటించలేదు. దీనిబట్టే శ్రీ దాను 'కానన్నమాటలను అనలేదు'అని అనిపించుకోడానికి తాపత్రయపడుతున్నారని స్పష్టపడుతోంది.

దాను ఎన్నడూ తనకి లాభపాటిగా వున్నప్పుడు కాంగ్రెస్‌వారిని కొనగలిగిన కొనడం మానలేదు. భారత కమ్యూనిస్టు పార్టీని కాంగ్రెసు శోకంటూ గంతులు వేయడం మానుకోలేదు

ఈనెల 20, 21 తేదీలలో మార్క్సిస్టు పార్టీ ఆధ్వర్యాన"ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రకటన విద్యా పైజ్ఞానిక మహాసభలు జరిగాయి. అందుకు ఏర్పడిన ఆహ్వాన సంఘంలో కాంగ్రెసుశాసనసభ్యులు శ్రీ కోట్ల రామచంద్రరావు ఉపాధ్యక్షులుగాను, పట్టుబుగా శ్రీ బూర్లగడ్డ వెంకటస్వామి (కాంగ్రెసు) వాణిజ్య మండలి అధ్యక్షులు, వీరుగాక కాంగ్రెసుకి చెందిన శ్రీ ఆర్. ఎస్. చలం. శ్రీ అయ్యా సత్యం యాదవ్, అధ్యక్షులు శ్రీ వెంకన్నదొర వున్నారు.

20 వ తేదీ మహాసభల ప్రారంభానికి ముందు జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు, మాజీ చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఆ సందర్భంగా "ఎగురాలి ఎగురాలి జాతీయ జండా, కూడు రంగుల జండా ముత్తుపైన జండా" అన్న గేయాన్ని తదివారు.

రాత్రి పైజ్ఞానిక సభ ప్రదర్శనతో - కాంగ్రెసు శాసనసభ్యులు పట్టుబుత్రి తన్నీరు బుల్లయ్య అధ్యక్షత వహించారు.

కాంగ్రెసుకి చెందిన రాజానగరం సమితి అధ్యక్షులు ఇహుమతి ప్రదానం చేశారు. యివన్నీ వారి ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ కరపత్రంలో ప్రకటించినవే.

వీరుగాక ఆహ్వానసంఘంలో అనసంఘ ప్రముఖులుకూడా దండిగానే వున్నారు.

ఇదంతా కల్పితమేనని దాను అనవచ్చు. లేదా దానికి వారు మరో వివరణ వారి పత్రికలో యివ్వవచ్చు.

అభ్యుదయ వాదులైన కాంగ్రెసు వాదులతో సహా అన్ని అభ్యుదయ శక్తులను కలుపుకుని సమాజ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నడపాలని భారత కమ్యూనిస్టు పార్టీ తన విధానాన్ని స్పష్టపరిచింది.

మార్క్సిస్టులు అసహిష్ణు మూక కమ్యూనిస్టు పార్టీని తిరుగుతూ, ఆదరణలో కాంగ్రెసు వారిని అవసరమైనవుడల్లా కౌగలించుకుంటూ, అవకాశవాద, తీవ్రవాద వద ప్రయోగ రాజకీయ సమరాన్ని సాగించే మార్క్సిస్టుపార్టీ దివాళాకోరు రాజకీయాలను ప్రజలు ఇంకా అర్థం చేసుకోవడం లేదనే భావిస్తున్నారా? కేవలం బాలాజీదాసు ఖండనతో ప్రజలు మోసపోరు

అందుకనే మీ ఐక్య ఉద్యమ ఉపాధ్యాయ మహాసభల తతంగాన్ని చూచి మార్క్సిస్టులు ఎంత అవకాశవాద రాజకీయవాదులో, వారు అతివాదం ముసుగుక్రింద మితవాద నాటకాన్ని ఆడగలరో ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారు.

అది వ్యక్తిగా బాలాజీదైనా, వారి మార్క్సిస్టుపార్టీ అయినా అవకాశవాద పూనికో ఒకసారి దిగజారడం ప్రారంభించాక మరిపైకి రావడం కష్టం.

ఇట్లు
వరదాబ్రహ్మానందం,
రాజమండ్రి

హోమియోపతి వైద్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

మహాశయా :

హోమియోపతి వైద్య అభివృద్ధి విషయంలో మన కేంద్ర ప్రభుత్వము సవతి తల్లి ప్రేమ చూపిస్తూంది. అభివృద్ధి పథకాలన్నీమాటల్లోనేగాని చేతల్లో ఏమీ కనపడుట లేదు అదే నిజమైతే ప్రత్యేక హోమియోపతిక్ అనుపత్రులు స్థాపించేవరకు ప్రస్తుతమున్న అన్ని గవర్నమెంటు ఆల్లోపతి అనుపత్రులలో హోమియో మందుల వాడుకను ప్రవేశపెట్టించి హోమియోపతి వైద్య అభివృద్ధికి తోడ్పడ కూడదా ?

20 వేల మంది ప్రజలు నివసించుచున్న ప్రతి గ్రామములో హోమియోపతి డిస్పెన్సరీలను స్థాపించి పేద ప్రజలకు ఉచిత వైద్య సౌకర్యమును కల్పించవలయును దీనివలన అటు తడుపుకొని విరుద్యోగులుగా వున్న హోమియోపతిక్ ఫిజిషియన్ల సమస్య తీరుతుంది, ఇటు హోమియో వైద్య అభివృద్ధి జరుగుతుంది.

అల్లోపతి మందులకన్న హోమియోపతి మందులు చాలా చౌకని, ఎందరో తడుపుకొన్న హోమియోపతిక్ ఫిజిషియన్లు విరుద్యోగులుగా వున్న విషయం అందరకు తెలిసిన విషయమే

ఈ మధ్యనే కేంద్ర హోమియో కౌన్సిల్ యాభైను 34 మంది సభ్యులతో కేంద్ర ప్రభుత్వము ఏర్పరచింది పై విషయము అను ఆ కౌన్సిల్ శ్రద్ధగా పరిశీలించి వెంటనే తగిన శర్యలు తీసికొని హోమియోపతి వైద్య అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు,
డాక్టర్ కె. వి. రావు
పుయ్యూరు

జూనియర్ లెక్చరర్లుగా ఓరియంటల్ పట్టభద్రుల నియామకం అవశ్యకత

మహాశయా :

తెలుగులో జూనియర్ లెక్చరర్ల నియామకం విషయంలో పట్ట లేదా సెకండ్‌క్లాసు యం యే. డిగ్రీ వారినీ, యస్. యస్. యల్ సి. పాసై ఓరియంటల్ డిగ్రీ కలవారిని అర్హులుగా నిర్ణయిస్తూ ఆంధ్ర ప్రభుత్వం 1973 నెవెంబరు 19వ తేదీన జి ఓ ఎం ఎస్. నెం. 989 (ఎడ్యుకేషన్) ఉత్తరువు జారీ చేసింది

కాని ఇటీవల కళాశాలలో జూనియర్ తెలుగు లెక్చరర్ల నియామకంలో యం యే డిగ్రీవారిని నియమిస్తూ ఓరియంటల్ డిగ్రీ వారిని ఆ పదవికి అనర్హులని త్రోసిపుచ్చుతున్నారు.

ప్రభుత్వం యీ సందర్భంగా జారీచేసిన జి. ఓ. నెం గమనించి జూనియర్ తెలుగు లెక్చరర్ల నియామకంలో ఓరియంటల్ డిగ్రీవారికి న్యాయం కలిగించవలసినదిగా కోరుతున్నాను.

ఇట్లు
శంకరప్రసాద్,
కార్యదర్శి. అఖిలకళాసమితి,
కాకినాడ, పశ్చిమ గోదావరిజిల్లా.

పంచాయతీ సమితులు

మహాశయా :

నేటి మన "సమితి వికేంద్రీకరణ పరిపాలన"పై తులనాత్మకపరిశీలనకై జవహర్ లాల్ యూనివర్సిటీలో యం. ఎ పోస్టు యాతకి విద్యార్థులం కొందరం ఆంధ్ర ప్రాంతానికి వచ్చాం. ఈ సర్వేలో చాలా మంది వ్యక్తులనుండి, సంస్థలనుండి అభిప్రాయాలను, సమాచారాలను సేకరించాము. కొన్ని అవక్షేపకర అంశాలను యీ దిగువ పేర్కొంటున్నాం.

నేటి సమితి పరిపాలన మొత్తంమీద అసంతృప్తికరంగానే వున్నట్లు తేలింది. సమితులు ఆశ్రిత పక్షపాతానికి, అవినీతికి ఆటపట్టుగానే వున్నట్లు యెక్కువ మంది అభిప్రాయ పడ్డారు. ప్రాథమిక విద్య కూడా సమితి పరిపాలనలో వుండడంవల్ల అనేక మంది వుపాధ్యాయులు వుపాధ్యాయుల తమ తీవ్ర ఆవేదనను వ్యక్తపరచారు గుంటూరు ప్రాంతంలోని అమృతలూరు" అనే సమితిలో యిటీవల ఒకేనెలలో 380 మంది వుపాధ్యాయులను బదిలీ చేశారు మొత్తం ఆ సమితిలో టీచర్ల సంఖ్య 400 భార్యాభర్తలను దూరంచేస్తూ యెక్కువ బదిలీలు జరిగాయి; ఈ సమితి అధ్యక్షులు వుపాధ్యాయుల బదిలీలే తమ విధిగా పెట్టుకున్నారని ఓ వుపాధ్యాయిని ఆవేశంతో అన్నారు

ఎడువుల పంపిణీవిధానంలోకూడా రైతులు యీ పంచాయతీ సమితుల పట్ల నమ్మకాన్ని వెలిబుచ్చలేదు భూమిలేస్తు వసూళ్ళు జారీకి అప్పగించాలనే ప్రతిపాదనకు హెచ్చుమంది విముఖులు. పంచాయతీ సభ్యులందరూ కలసి సమితి అధ్యక్షుని యెన్నుకోవాలని చాలామంది అభిప్రాయం ప్రాథమిక విద్య జరుపుకునే రాజకీయాల్లో పడి నలిగిపోతోందని చాలామంది భావిస్తారు.

ఇట్లు,
కె యస్ నాథన్,
పి. మరేశ్,
శేఖర్‌నాథ్,
జవహర్‌లాల్ నెహ్రూయూనివర్సిటీ ఢిల్లీ

మున్సిపల్ ఎన్నికల చట్టంలో సూర్పులు

మహాశయా :

డిసెంబరులో జరుగవలసిన మునిసిపల్, ఎన్నికలు 1975 జూన్ వరకూ పొడిగించుటకు మంత్రివర్గం నిర్ణయించడం సంతోషకరమైన విషయం

జూన్ నెలలో జరిపే ఎన్నికలు పాత పద్ధతిలోగాకుండా లోగడ నిర్ణయించినట్లు అధ్యక్షుణ్ణి ఓటర్లు వేరుగా ఎన్నుకునేటంగా వెంటనే మున్సిపల్ చట్టాన్ని సవరణ చేసి, అన్ని రాష్ట్రాలకు అదర్శప్రాయంగా ఎన్నికలు జరపవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇట్లు
తల్లా బుచ్చయ్య,
మాజీ మున్సిపల్ కౌన్సిలర్
భీమవరం.

భూస్వాముల సమావేశం

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, నవంబరు 19

తాడేపల్లిగూడెం తాలూకా రైతుసమాఖ్య పేరుతో భూస్వాముల సమావేశం తాడేపల్లిగూడెం మున్సిపల్ ఆడిటోరియంలో నవంబరు 11 న జరిగింది

ఈ సమావేశానికి అత్తిలి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కలిదిండి విజయనరసింహరాజు, తుమ్మలపల్లి సత్యనారాయణ, శాయర్ కృష్ణంరాజు హాజరైనారు.

సమావేశం ప్రధానంగా భూసంస్కరణలను నమ్ము చేయటానికి సాగించాల్సిన కార్యక్రమంమీదే కేంద్రీకరించబడింది.

భూసంస్కరణలు వస్తే రైతులందర్నీ నాశనం చేస్తాయని, వాటిని ఎంతబడ్డు అర్జెన్సీ వ్యతిరేకించాలని పలువురు వక్తలు చెప్పారు

శ్రీ కలిదిండి విజయనరసింహరాజు ప్రసంగిస్తూ భూసంస్కరణల నిర్వహణలో కొన్ని లోపాలున్నాయని, కాంగ్రెసుపార్టీ క్రమశిక్షణ పేరుతో తన నోరు కట్టివేశారని, అందుచేత అసెంబ్లీలో ఏమీ చేయలేక పోయానని వివరించారు ఇంకా శ్రీయుతులు తుమ్మలపల్లి సత్యనారాయణ, శాయర్ కృష్ణంరాజు ప్రసంగిస్తూ, తలకాయ ఉన్నవారు చేసిన తప్పుకాదనీ, రైతులంతా సంఘటిత శక్తిని చూపితే తప్పులు, ఎగిరిపోతాయన్నారు ఈ తప్పులో ఉన్న లోపాలద్వారా కోర్టుకులాగితే తప్పు ఎగిరి పోతుందనీ భూసంస్కరణలవల్ల నష్టపోయే రైతులంతా కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలనీ చెప్పారు

రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం కార్యవర్గ సమావేశం

రాజమండ్రి, నవంబరు 19

ఆంధ్ర ప్రొవిన్షియల్ ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యనిర్వాహక వర్గం యీనెల 15, 16 తేదీలలో యిక్కడ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. వెంకటస్వామి అధ్యక్షతన సమావేశమై తమ కోర్కెలను ప్రభుత్వం వెంటనే అంగీకరించకపోతే నెలాఖరున సమ్మె నోటీసు యివ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది

శనివారందరికీ ఇంక్రిమెంటు రివిజన్ నెలకి 150 రూపాయలు పెంచుతూ రివైజ్ చేసే పరకూ యివ్వాలని ఎస్. ఎం. ఆర్. అను తొలగించే విధానాన్ని అవు చేయాలని మూడు సంవత్సరాల సర్వీసుగల ఎస్. ఎం. ఆర్‌లను రెగ్యులరైజు చెయ్యాలనీ, ఉద్యోగుల పిల్లలకు బోర్డు రెగ్యులేషన్ల మేరకు ఉద్యోగావివ్వాలనీ, తదువుకున్న పిల్లలకి కలెక్టర్లకు ఎల్ డి సి పోస్టు యివ్వాలనీ, ప్రొవిన్షియల్ ఉద్యోగాలకు, యితర సదివారికి మధ్యగల జీతాల వ్యత్యాసాలను తొలగించాలని పేజ్‌బోర్డు రికమండేషన్ల ప్రకారం వేతన నివ్వాలనీ యింకా ఎన్ని కోర్కెలు తెలిపారు.

కమ్యూనిస్టుపార్టీ నిధికి వరికోతలు

భద్రాచలం, నవంబరు 19

ఇక్కడకు 9 మైళ్ళ దూరంలో ఉన్న నరసాపురం చుట్టుప్రక్కల పేద వ్యవసాయ కూలీలు, గిరిజన తదితర వెనుకబడిన ప్రజలు సుమారు 150 మంది కమ్యూనిస్టు పార్టీ నిధికి యీ నెల 14 వ తేదీన వరి కోతలు కోసి ఆ ధాన్యం పార్టీకి యిచ్చారు. నరసాపురం గ్రామంలో మొట్టమొదట పొలాలు వరికోత కోసి పార్టీ నిధి యిచ్చారు. వరికోతలో పాల్గొన్న ప్రజానీకం ఎంతో ఉత్సాహం కనబరచారు.

క్రికెట్ టీముల సెలక్షన్ ట్రైల్స్

గుంటూరులో 24 న

గుంటూరు, నవంబరు 20

గుంటూరు, ప్రకాశం జిల్లాల పాఠశాల క్రికెట్ జట్లను ఎంపిక చేయటానికి గుంటూరులోని పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో ఈ నెల 24 వ తేదీ ఉదయం 9 గంటలకు సెలక్షన్ ట్రైల్స్ జరుగుతాయని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సెంట్రల్ జోన్ కార్యదర్శి శ్రీ పి. హరనాథబాబు ఒక ప్రకటనలో తెలిపారు

18 సంవత్సరాల లోపు వయస్సు గల అన్ని పాఠశాల విద్యార్థులు, జూనియర్ కళాశాల విద్యార్థులు ట్రైల్స్‌లో పాల్గొనవచ్చును. విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులనుండి వయస్సుకు సంబంధించిన సర్టిఫికేట్లను విద్యార్థులు తమవెంట తీసుకొని రావాలి

చిత్తూరు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమం

కలెక్టరు వివరణ

తిరుపతి, నవంబరు 20

జిల్లాలో చిన్న నీటివనరుల తక్షణ రిపేర్లకుగాను రు. 43 లక్షలు, గ్రామాల విద్యుత్శక్తి పథకానికు రు 16 56 లక్షలు, గ్రామీణ మంచినీటి సౌకర్యాలకు రు. 14 లక్షలు, భూగర్భ జలవనరుల సర్వే రు. 1 50 లక్షలు పశుగణాభివృద్ధికి 11 లక్షలు దనం కేటాయించబడినట్లు చిత్తూరుజిల్లాకలెక్టరు శ్రీరాజాజీ పత్రికలవారికి తెలిపారు

ఈ మొత్తం కేంద్రప్రభుత్వ నిధులనుండి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధినుంచి కేటాయించబడ జరిగినదనీ, 1974-75 సంవత్సరంలోనే వినియోగించి ప్రజా సౌకర్యాలు సమకూర్చుతామనీ చెప్పారు.

తిరుపతిలో రష్యన్ భాషా తరగతులు

తిరుపతి, నవంబరు 20

స్థానిక గోవిందరాజా అర్బన్ బ్యాంకు ఆవరణలో రష్యన్‌భాషా తరగతులు నవంబరు 17 వ తేదీ సాయంత్రం ప్రారంభమయాయి.

సర్టిఫికెట్ కోర్సు జరుపుటకు 32 మంది క్లాసుకు హాజరయారు. ఇంకా పరికొంత మంది చేరే అవకాశంవుంది. క్లాసుకు హాజరవుతున్న వారిలో అత్యధికులు కళాశాల ఉపాధ్యాయులు రీసెర్చి స్కాలర్లు వున్నారు. శ్రీ రాజమన్నార్ (బెంగుళూరు) వుపాధ్యాయులుగా పని చేస్తున్నారు.

ఈక్లాసులకు స్థానిక ఇస్కాన్ కాలేజి అధ్యక్షులు ప్రొఫెసర్ శ్రీనివాసులు నాయుడు ప్రారంభోత్సవం చేశారు.

బంగారం పెరుగుతూలకు గడువు పొడిగించ వలసిన అవశ్యకత

విజయవాడ, నవంబరు 20

గుంటూరుజిల్లా విజయవాడ సెంట్రల్ బ్యాంకులో యీనెల 14 వ తేదీతో బ్యాంకులో బంగారంతాకట్టుపై ఇచ్చే అప్పుగడువు అయిపోయింది అధికారులు చెప్పడంతో అప్పుకోసం వచ్చిన రైతులు నిరాశతో వెళ్ళిపోయారు.

ఇంతవరకు బ్యాంకులో రు. 8 లక్షలు రుణాలు యిచ్చినట్లు చెప్పారు

ప్రస్తుతం తమకు డబ్బు దొరకడం కష్టంగాన, వ్యవసాయపు పెట్టుబడులకై బడ్డీలు పెంచి బంగారంపై అప్పులయిచ్చి తమను ఆదుకోవలసిందిగా రైతులు కోరుతున్నారు.

హైదరాబాదు పట్టణ సోషలిస్టుపార్టీ సభ

హైదరాబాదు, నవంబరు 20

హైదరాబాదు పట్టణ సోషలిస్టుపార్టీ జార్జిసభ ఈనెల 18 వ తేదీన యిక్కడ జరిగింది మహాసభకు 60 మంది ప్రతినిధులు హాజరయ్యారు. పట్టణ సోషలిస్టుపార్టీ చైర్మన్ శ్రీ విమ్మగడ్డ మాధవరావు హాజరయారు.

పార్టీ నాయకుడు శ్రీ వి సత్యనారాయణ రెడ్డి సభను ప్రారంభిస్తూ అవినీతి, నిరుద్యోగం, అధికధరలు, బ్లాక్‌మార్కెటు వగైరాలకు వ్యతిరేకంగా కాంగ్రెసేతర వ్యతిరేకించే యితర వామపక్ష పార్టీల సహాయంతో ఆందోళన ప్రారంభించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ తుమ్మల చౌదరి, తెలంగాణా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ పీతల్‌సింగ్‌లు సందర్భోచితంగా ప్రసంగిస్తూ క్రమశిక్షణతోనూడిన పార్టీని నిర్మించవలసిందిగా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. వీరిద్దరు ఆందోళనపై పార్టీ సభ్యులలో ప్రచారం చెయ్యవలసిందిగా కోరారు

శ్రీయుతులు విమ్మగడ్డ మాధవరావు చైర్మన్‌గా, శాకూర్ జితేంద్రసింగ్ కార్యదర్శిగా, 13 మంది సభ్యులతో నూతన కార్యవర్గ ఎన్నికైంది

అరినెన్సు స్థానే బిల్లు

కేంద్రమంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 20

వ్యవస్థలకు వ్యతిరేకంగా తర్కలు తీసుకొనేందుకు ప్రభుత్వానికి అధికారంయిస్తూ అంతరంగిక భద్రతాచట్టాన్ని సవరిస్తూ జారీచేసిన ఆర్డినెన్సు స్థానే ప్రవేశపెట్టబోయే బిల్లుకు కేంద్రమంత్రివర్గం నేడు ఆమోదం తెల్పింది.

బియ్యం రేషన్ కోటా పెంచాలని మాచిగడ్డ రామయ్యదాసు నాయకత్వాన ఆధ్వర్యాన జరుగుతున్న నిరాహారదీక్షలో పాల్గొన్నపట్టణ మహిళా సమాజ్య కార్యకర్తలు

"అమ్మమనసు"లో భారతి, చలం

చిత్రసమీక్ష

అమ్మమనసు

"స్త్రీ ప్రేమను సుఖాన్ని త్యాగంచేయగలదు ప్రాణాలను సైతం అర్పిస్తుంది" అనే కన్నబిడ్డను విడచివుండలేదు బిడ్డ గొప్పదంగా జీవించాలని కోరుతూ తన్నుచేయిక పోయినా సమాజాన్ని ధైర్యంగా ఎదిరించి జీవించలేదు భగవంతుని దయతో జీవితాన్ని వెళ్ళబుచ్చాలని ఆశిస్తుంది' అనగల మనిషి మన స్తత్వం కథాంశంగాగల చిత్రం విజయలక్ష్మి వారి "అమ్మ మనసు '

ధార్మిక మాధవి అనాథ శిశు శరణాలయాన్ని స్థాపించి దిక్కుమొక్కులేని బాలబాలికలను పాలుతున్నది రాజా అశరణాలయంలో పనిచేసే ఉద్యోగి మాధవిపై శక్తిగల వ్యక్తి మూగవాడైన "బాబు"పై అతనికి ఎంతప్రేమోగురప్పందారాలైన అంత మోజు. ప్రతి ఎండవానికి హాజరయ్యేరాజాకు, విజయ ప్రతిపారీ జారవడుతుంది ఇద్దరికీ జాక్‌పాట్ పరిణతపోయినా ప్రేమగీతాలాపన రిస్తాయి, పేరు రాకైనా ఐశ్వర్యంలో తూకైనా రాజాను విజయ ప్రేమించుటం ధనవంతురాలైన అమె అక్కకు గిట్టదు.

బాబు చెప్పిన నెంబర్లతో జాక్‌పాట్ పొందిస్తాడు రాజా సగం డబ్బిచ్చి బాబుకిస్తానంటాడు రాజా తల్లి తండ్రులకు మేము మేమంటూ పడుగెత్తుకొస్తారుకొందరు. అసలు తల్లి నికానేనని చెప్పలేకపోతుంది కన్నతల్లి బాబు శ్రేయస్సుకై రాజా అతనిని దత్తత తీసుకుంటాడు విజయను వివాహం చేసుకోమని అమెఅక్కయ్య రాజాను ప్రాధేయపడుతుంది విజయకు పిల్లలుపుడితే బాబుమనవిగా చూడనన్నభయంతో రాజా అంగీకరించడు మాధవి సత్వరెప్పి, పట్టుబట్టి వారి వివాహం జరిపిస్తుంది

విజయ గర్భవతవుతుంది. ఆమె గర్భాన్ని తీసివేయమని మాధవిని రాజా కోరుతాడు మాధవి అంగీకరించదు ఇరువురి సంభాషణను పూర్తిగా వినని విజయ అపార్థం చేసుకొంటుంది. బాబును సరిగా చూడడు బాబు జ్వరపడతాడు. మాధవి రాజాకు పుట్టిన బిడ్డ బాబుఅన్న అనవాదు వింటుంది

విజయబావ, మాధవీలు మంచి స్నేహితులు విజయను అక్క వివాహంకై తాను ప్రేమించిన అమె బావను వదులుకొని అతని కారణంగా అవివాహితగానే కన్నబిడ్డ బాబు. ఈ రహస్యంబయటపడితే బాబు పెద్దయిన తర్వాత గౌరవంగా జీవించలేడని తనలోనే యిముడ్చుకుంటుంది. విజయ ప్రేమకై అల్లాడుతూ మరణదశలో వున్న బాబును, విజయ, రాజాల దాంపత్యాన్ని కాపాడటానికి యీ రహస్యాన్ని విజయ బావ పెళ్లాడిస్తాడా అన్నదే సమస్య" పెళ్లాడిస్తే ఏమవుతుందనేది చిత్రం ముగింపు తెలిపే సమాధానం

నలుగురిలో తల్లిగా చెప్పుకోలేక కన్నతీసివి దాచుకోలేక బాబు క్షేమంకై అను క్షణం ఆరాటపడే తల్లిగా, ధైర్యంలేక జీవితాన్నే కోల్పోయిన మహిళ మాధవిగా జయంతి. మంచి మనసు గల వ్యక్తిగా రాజు, మెత్తని మనసుగల వ్యక్తిగా సత్యనారాయణ, అరమరికలులేనిఆడదానిగా కళ, నిత్య జీవితంలో కన్నించే మనుషుల్లాగానే తెరపై కన్నించారు. సటనా స్థాయిలను పెంచుకున్నారు. భారతి నటన సహజంగా వుంది

తెలుగు నాటగల కొద్ది మంది మంచి దర్శకులలో ఒకరుగా శ్రీ కె విశ్వనాథ్ తన స్థానాన్ని మరింత పదిలపరచుకున్నారు యీ చిత్రంద్వారా మామూలు మనుషుల మనస్తత్వాలను అవరిధిలోనేవుంచేసి కథనంగా చిత్రం ఎక్కడా కన్నదాట్లు వేయకుండా స్క్రీన్‌ప్లే సమకూర్చారు. పాటలు, సదాలు వెనక కూడ వారి చేయి కన్నిస్తుంటుంది.

చిత్రంలోని పాటలలో రోజా మాట్లాడుకునే చిన్న చిన్న పదాలు, ఆ సన్నివేశాల పెద్ద పెద్ద భావాలు కన్పిస్తాయి వీటూరి సుందర రామమూర్తి, దేవులపల్లి కృష్ణశాస్త్రి సి నారాయణరెడ్డిల సాహిత్యానికి కె వి. మహదేవన్ కూర్చిన బాణీలు వన్నె తెచ్చాయి.

మహిళలను మిక్కిలి ఆకర్షించే యీ చిత్రాన్ని శ్రీ జి వి యస్ రాజా నిర్మించారు నవయుగద్వారా అవిర్ ప్రదాస్ ఎంటర్ ప్రైజెస్‌వారు డిస్ట్రిబ్యూట్ చేశారు

— యస్.

చోర్ చోర్

విజయానంద్, రంజన్, రీనాదుండా స్క్రీన్ మున్నగువారితో నవకేతన్‌వారు కలర్‌లో నిర్మించిన త్రయం, ఫ్రెన్స్ చిత్రమిది దర్శకుడు ప్రేమ ఎకాష్, రచన, నిర్మాణం : విజయానంద్ విజయవాడ గాంధీనగరంలో కొత్తగా నెలకొల్పబడిన తిరుమల ఎంటర్‌ప్రైజెస్‌ద్వారా ఆంధ్రలో త్వరలో విడుదల.

పల్లెపడుచు

పల్లెలో ఇంతక్కా తిరిగే అమ్మాయి గౌరి, అవు లక్ష్మి మందిపోస్తుంది. కాని కష్టాలొచ్చాయి వాళ్ళ స్నేహానికి

తర్వాతారంగా అని తిరిగే జమీందారు కొడుకు "దినబాబుగాడు" సహజంగానే కన్నువడిన ప్రతిపిల్లమీదా మిన్నులా విరిగి పడతాడు కాని తుంగం దినబాబుకి గాలం వేసేశాడు. బ్లాక్‌మెయిల్ చేసేశాడు పంథు దొరికితే లీల అనే బాంబరి ఆయనకి అందగట్టాలని విలన్ తంటా.

రకరకాల పరిస్థితుల ప్రాబల్యాలు, విధి బలియంలాటివన్నీ ముంచుకొచ్చి చిన బాబుతో గౌరి పెళ్ళి జరిగింది. కాని పెళ్ళి లోకి లీల వచ్చి పడింది. ఈ బాబుగారి పెళ్ళి ఎప్పుడో అయిపోయిందని పుండ బద్దలు గొట్టింది చినబాబు పట్టి చినభాభేమీ కాదు బాల పెదబాబు విశాల హృదయంతో పాటు విశాల గుణసంపన్నుడు అందుకని ఇద్దర్నీ ఒక ఇంట్లోనే ఉండిపొమ్మని సమస్యనిపరిష్కరించేశాడు కాని అదిఅయిందా ? కాలేదు ; పైగా చిక్కులన్నీ అక్కడే మొదలయ్యాయి

ఇక తుంగం, లీలా తలిసి ఒక్కసారి గౌరిని ధాని రంపాన పెట్టేశారు. పాపం గౌరి కెవరున్నారు గనక ? మొదటో చెప్పిన

"ఎవరికివారేయమునాతీరె" లో సత్యనారాయణ

లక్ష్మి వచ్చి అమాంతంగా అడుగుతుంది లక్ష్మిని తంపాలని చూశాడు. గౌరి ఉండి గదా మరి - అయినా ఎన్నో కష్టాలు జరిగిపోయాయి. అన్నిటినుండి ఈ అబలా, అవూ ఎలా బయటకి బయట పడ్డారు ? తుంగం, లీలలాంటి హాళ్ళ పాపం వాళ్ళనే ఎలా కొట్టింది ? గౌరి తన మనువు కుంకుమతో, అవుతో అబలాపడుతూ అనందంగా ఎలా గడిపింది ? ఈ తీవ్ర సమస్యకి సమాధానం మనత తంబైన్స్ "ఎలెవడుడు' సినిమాలో గొప్ప వెరైటీ ఉన్న హ్యూమన్ డ్రామాలో చూడొచ్చు

మనమలేకాక పక్షపక్షదులు కూడా తగినరీతిలో పాల్గొన్న చిత్రమిది. బ్రేక్ టేకింగ్‌గా ఉండే ఓ సన్నివేశంలో రైలు మహోవేగంగా వచ్చేస్తుంది కాని నోడులేని మూగఅవుడేంజర్ లైట్ చూపిదాన్ని అపేస్తుంది. అలాగే ఓ తుంటిబిడ్డను రక్షించడానికి జాయ పాయితో పాడుపైన అవుహూడా జోరా హోరీ పోరాడ్డం, దుందగుండమీద పోరాటం లాంటివి జనాన్ని ఇష్టే ఆకట్టుకుని ఈల వేయించాయి.

చిత్రానికి కేంద్రంగా ఉన్న కారదనటన ఉత్కృష్ట ప్రశ్నేకతను అడుగడుగునా చూపిస్తుంది కృష్ణంరాజు డిగ్నిటీతో నటించాడు విలన్ ఛ్యాంపస్‌లుగా సిద్ధహస్తులైన త్యాగరాజు, విజయలలిత గురించి చెప్పేదేముంది? రాజబాబు, రమాప్రభ, అన్నిటికి మించి జ్యోతిలక్ష్మి కలవడంతో బాక్సాఫీస్ కి అన్నిటినీ వీరుపోకుండా పోగుచేసుకుంటే చిత్రం సెంట్ పెంట్ సుందరిగ్రిల్, కైర్రింలాంటి అన్ని రకాల 'భావాల్ని పెక్కే ప్లాటుగా చేశారు దర్శకుడు సత్యం, నిర్మాత వాసిరాజు ప్రకాశం. అంధ్రలో ఇది విజయా పిక్చర్ వారిద్వారా విడుదలైంది.

—షైలూ

తిరుగుబాటువీరుడు

జయలలిత, నమ్మశ్రీ శివాజీగణేశన్ ముత్తురామన్, టి పద్మిని, నంబియార్ నగేష్‌లతో దనలక్ష్మి పిక్చర్స్ ఏ సి. త్రిలోకందర్ దర్శకత్వంలో కె భాషలో నిర్మించిన తిరుగుబాటువీరుడు చిత్రమిది

రాజశ్రీ మాటలు, పాటలు వ్రాయగా విశ్వనాథం, రంగారావు సంగీతం సమకూర్చిన ఈ చిత్రాన్ని ఆంధ్రలో నిర్మాత ఏవిండిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేస్తున్నారు.

'దేవదాసు'లో విజయనిర్మల

సినిమా

దేవుడు చేసిన బొమ్మలు

రోజారమణి, రత్న, రాజశ్రీ, శ్రుతిరాణి, యం సి ప్రసాద్, భరతసిం

వ్యవసాయరంగం

మిరప, జొన్న తెగుళ్ళు - కొన్ని సూచనలు

ఖమ్మం జిల్లా

తిరుమలాయపాలెం, మధిర, భద్రాచలం, కల్లు, వెంకటాపురం మొదలగు ప్రాంతాలలో మిరపనంట బాగాపేయడం జరిగింది. మిరప నంటపై ప్రస్తుతం కొన్ని రకాల చీడపీడలు ఆశించడం జరిగింది. వాటిని గురించి తెలుసుకుందాం.

1 పచ్చపురుగు : ఈ పురుగు పచ్చగా నుండి దాదాపు అంగుళం పైగా వుంటుంది ఈ పురుగు ఆకులను మొగ్గలను తింటూ వుంటుంది కాయ తయారయిన తర్వాత రొదిమ క్రిందగా రంధ్రము చేసు కొని కాయ లోపలి పదార్థాన్ని తినివేసి, నంట దక్కకుండా చేస్తుంది. ఈ పురుగు నివారణకు నెవిన్ 50 శాతం గాని, నెవిమోల్ 40ఎల్.వి గానిఒకరాకు 50 గ్రాములు 120 లీటర్ల నీటిలో కలిపి ఈ దశలో అరికట్టవచ్చును.

ముడుత - త్రిప్స్ అనే పురుగులు వలన ఈ ఆకు ముడుత గడ్డకుంటుంది ఈ పురుగు ఆకుల్లోని రసాన్ని పీల్చివేస్తుంది. అందువలన మనం తల్లి మందు ఆకుల రసములోనికి పోయేమందును మాత్రంఎన్ను కోవాలి. అంటే సిస్టమిక్" స్వభావంగల మందులు కావాలి అని మెటాసిస్టాక్స్, అంతియోరోగోర్ మొదలగు తల్లిసమదలమందు ఆకు రసములోనికి కలిసిపోయి ఆ రసాన్ని పురుగు పీల్చితే పురుగు నశించడం జరుగు తుంది.

ఆకుమచ్చ తెగులు .. బ్యాక్టీరియా వలన నల్లమచ్చలు ఏర్పడి క్రమంగా క్రింద ఆకులు అపైన లేత ఆకులు నండి పోయి రాలిపోవటం జరుగుతుంది ఈ తెగు లును 80గ్రాం అగ్రిమైసిన్100అనే మందును 600 గ్రాములు రాగి సంబంధమయిన వంగిపైడతో కలిపి జల్లిన మంది వలి కాలు పొందవచ్చును.

పశ్చిమ గోదావరిజిల్లా

ప్రతి సంవత్సరం ఈ జిల్లాలో లక్ష్మీ పురం, విజయరాయి, భావిలాజగూడెం, గోవన్నపాలెం మొదలగు ప్రాంతాలలో దాదాపు మూడు వేల ఎకరాలలో నేవెసలర్ సీడ్స్ కార్పొరేషన్‌వారి ఆధ్వర్యంలో హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాభివృద్ధి కొరకు వేస్తూంటారు. ఈ ప్రాంతాలలో కొన్నిచోట్ల ఈ పంటపై మొవ్వు పురుగు పడినట్లు తెలియవచ్చింది వన్నెవి ఈ అడ్డెపురుగు మొవ్వులోనికిచేరి లేతగా వుంటే మొవ్వు సుడివేయుట కలన మొవ్వు తడిపోయి మొక్క ఎండిపోవటం జరుగుతుంది ఈ పురుగును స్ప్రే చేయటం ద్వారా అరికట్టాలంటే ఎకరాకు 500 గ్రాములు నెవిమోల్ 40 L V గాని లేక నెవిన్ 50 శాతం నీటిలో కలిపి జల్లెడి మందులోగాని రక్షణపొందవచ్చును నెవిన్ 4 శాతం గుళికలు మొవ్వులో పడే బట్లు వేయుట ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చునని తేలింది.

హైబ్రిడ్ జొన్న : ఈ పై ప్రాంతాలలోనే హైబ్రిడ్ జొన్న విత్తనాభివృద్ధి కొరకు 1500 ఎకరాలలో దాదాపు వేస్తున్నారు. ఈ పంటపై మొవ్వుసుడంటే తెగ కాకిడి ఎక్కువగా వుంటుంది ఈ తెగ కాకి నుండి తప్పించుకొనుటకు విత్తనాలుదాలలో వేయునపుడే "సెవిమిక్ 10 జి"అనే మందుతో వేసినపుడు (ఎకరాకు 4 కిలో) అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చునని తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయంవారు నిరూపించి చేసినారు.

కృష్ణాజిల్లా

విజయవాడ భరిసర ప్రాంతాలలోనూ పామద్రు, కూచిపూడి ప్రాంతాలలోను "వంగ" పంటవుంది ఈ పరట మీద ప్రస్తుతం తలత్త మరియు కాయను కొలిచే అడ్డెపురుగు ఆశించి పంటను నాశనం చేస్తున్నట్లు తెలుస్తూంది ఈ పురుగు ఆశించిన కాయలను ముందు కోసివేసి తర్వాత నెవిన్ 50 శాతం మందు ఎకరాకు 500 గ్రాము నుండి 1 కిలోవరకు పంట వయస్సును బట్టి తల్లుకొనిన ఎడల ఈ పురుగును అరికట్ట వచ్చును

కంది, కొండవల్లి,మైలవరం,తిరువూరు కందికతల్ల మొదలగు ప్రాంతాలలో కందిపంట పూతదశలో నున్నది. ఇప్పుడిప్పుడే కాయ తయారు అవుతుంది. పోయిన సంవత్సరం ఈ పంటపైన పచ్చ పురుగు తీవ్రంగా ఆశించి పంటను 25 శాతం వరకు అందనీయకుండా చేసింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఈ పురుగునకు ఎంతో అనుకూలంగా వున్నాయి. అందువలన ఈ పురుగు కనిపించిన వెంటనే నెవిన్ 5 శాతం పొడి ఎకరాకు 10 కిలోల వరకు జల్లుట ద్వారాగాని, లేక ఎకరాకు 500 గ్రాముల నుండి 750 గ్రాముల వరకు నెవిన్ 50 శాతంగాని లేక నెవిమోల్ 40 LV గాని స్ప్రే చేసుకొనిగాని అరికట్టవచ్చును

విమానంద్వారా నెవిన్ 85-యస్.

గుంటూరు, నవంబరు 4

నర్సారావుపేట తాలూకా,-వాదెండ్ల సమీపంలోని చిలుకమామిళ్ళ గ్రామములో తూనెల 13 వ తేదీన విమానంద్వారా, 'నెవిన్-85 యస్' అనే క్రిమి సంహారక మందునుజల్లే కార్యక్రమం మొదలయింది.

జిల్లా కలెక్టరు శ్రీ కె చంద్రయ్య మందుకలిపిన నీటిని విమానం టాంకులో పోయటం ద్వారా ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు

నెవిన్ 85-యస్ పుర్తి స్థాయిలో యూనియన్ కార్బయిడ్ తరపున శ్రీ యస్. ఆర్. శ్రీనివాస్, శ్రీ కె సాంబశివరావు, శ్రీ పి. యల్. ప్రసాద్ శ్రీ జి ఆర్. కె. మూర్తి, శ్రీ పి. గోపినాథ్ ఈ కార్యక్రమానికి కావలసిన సాంకేతిక సహాయాన్ని అందించారు

పనుమర్రు యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీ ఎ. యల్. నారాయణ ఆర్థిక సహాయాన్ని బ్యాంకుద్వారా ఏర్పాటు చేశారు

నవంబరు 13న కాకుమాను గ్రామంలో కూడా నెవిన్ 85-యస్. మందు జల్లు కార్యక్రమం మొదలయింది. గుంటూరు జిల్లా వ్యవసాయ డిప్యూటి డైరెక్టర్ శ్రీ పి నుబ్బారావు, అసిస్టెంట్ డైరెక్టరు ఆఫ్ ఎగ్రికల్చర్ శ్రీ కేశవశాస్త్రి, యూనియన్ కార్బయిడ్ తరపున శ్రీ కె సాంబశివరావు, శ్రీ పి. గోపినాథ్, శ్రీ పి యల్. ప్రసాద్ మొదలగు వారు రైతుల తరపున శ్రీ కె సూర్యయ్య అధ్యక్షం వహించారు.

ప్రత్తి పంటకు విశేష నష్టం కల్గించే కాయ తొల్చు పురుగును, సమర్థవంతంగా నిర్మూలించేందుకు ఈ కార్యక్రమం పుర్తైన శంకుపడినది. మందు జల్లేటు, స్ప్రేయింగ్ పద్ధతులు అన్ని కలిసి దాదాపు ఎకరమునకు 30 రూపాయల వరకు రైతులు ఖర్చు పెట్టే, కేంద్ర ప్రభుత్వం మందు జల్లు కార్యక్రమానికయితే అప్పుడుగాను ఎకరానికి 7 రూపాయలు సబ్సిడీ ఇస్తుంది ఎకరమునకు 600 గ్రాముల నెవిన్ 85 యస్ 10 లీటర్ల నీటిలో కలిపి జల్లుకొనాలి

మార్క్సిస్టుపార్టీ నాయకుల గతితప్పిన గడసాము

సమైక్య కమ్యూనిస్టుపార్టీ రోజుల్లో కూడా సంబూద్రిపాదే, తన గోడమీది పిల్లి వాటానికి, "అటో అడుగు ఇటో అడుగూ" వెయ్యడానికి ప్రసిద్ధి చెందాడు అయితే, చివరికి అటు పక్కకి మరింత ఎక్కువగా ఒరిగిపోయి బేలన్సు తప్పదక, మార్క్సిస్టు పార్టీ ఎగుడు దిగుడు బాటలో కొచ్చేశాడు. చివరకాయనగారు తన జబ్బును-గడసాము అతిగా చెయ్యడాన్ని - తన పార్టీ అంతటికి సోకించనిచ్చినట్టుంది! "అతివాదం" ముసుగులో యిన్నాళ్ళు తలామజీ అయిన మార్క్సిస్టుపార్టీ అవకాశవాదం, అప్పుడా మేలిముసుగుసుకూడా వదిలేసి, నగ్నంగా, జుగుప్సాకరంగా బయట పడింది

ఉదాహరణకు, అక్టోబరు విప్లవ దినోత్సవ 57 వ వార్షికోత్సవ సందర్భంగా సోవియట్‌యూనియన్‌కు అది ఎంపిన అభినందన సందేశాన్ని తీసుకోండి "సోవియట్ యూనియన్ ప్రజలకూ, కమ్యూనిస్టుపార్టీకీ" వారు హార్దిక శుభాభినందనలు పంపారు. మరి, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం మాట ఏమిటి? దాని కేంద్రకమిటీ మాట ఏమిటి?

"రివిజనిస్టు నాయకత్వానికి" వ్యతిరేకంగా విప్లవకర సమ్యుతను" రెచ్చగొట్టాలను కుంటున్నప్పుడు మార్క్సిస్టుపార్టీ వ్యూహకర్తలు వారికెందుకు అభినందన అంద జేస్తారు?

ఈ సందర్భంగా గమనార్హమైన, అసక్తికర విశేషం మరొకటుంది మార్క్సిస్టు పార్టీ కేంద్రపత్రిక అయిన 'పీపుల్స్ డెమొక్రసీ' కనీస లౌక్యమైనా ప్రదర్శిస్తూవుంటే, భారతీయభాషల్లో ప్రచురించబడే మార్క్సిస్టు పార్టీ పత్రికలు అమాంతం సభ్యతకు కూడా స్వస్తి చెప్తున్నాయి.

ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ నుండి మార్క్సిస్టుపార్టీ రాష్ట్రకమిటీవారి తెలుగు వార పత్రిక 'ప్రజాశక్తి'ని తీసుకుందాం. అక్టోబరు 13 వ తేదీ సంచికలో మార్క్సిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యగా రచ్చిక ఉపన్యాసం ఈ విధంగా పేర్కొనబడింది : "తమ తమ దేశాలను అభివృద్ధి పరచుకుంటూ, అన్ని దేశాల్లోని ప్రజాతంత్ర, కార్మికవర్గ ఉద్యమాలకూ తోడ్పడాలని, ఆ దేశాల విముక్తికి సహాయ పడాలని, ఆ దేశాల్లో సోషలిజం సంస్థాపనకు తోడ్పడాలని మార్క్సు,ఎంగెల్సు, లెనిన్‌లు సోషలిస్టు దేశాలకు ఆదేశించారు వారి బోధనలకు, అటు సోవియట్ యూనియనూ, ఇటు చైనా కూడా ద్రోహం చేశాయి. సోవియట్ యూనియన్ ఒకవంక భారత ప్రభుత్వాన్నీ, దాని ప్రజావ్యతిరేక విధానాలనూ ప్రశంసిస్తూంటే, మరొవంక చైనా-పాక్ పాలకులకు కితాబులిస్తోంది "

ప్రజాశక్తి రాతలు

"అదే "ప్రజాశక్తి' ఆగస్టు 25 నాటి సంచికలో ఆంధ్రప్రదేశ్ మార్క్సిస్టుపార్టీ రాష్ట్రకమిటీ కార్యదర్శి శ్రీ మోటూరి హనుమంతరావు, కామ్రేడ్ తుంద్రరాజేశ్వరరావు గారికి అర్డర్ ఆఫ్ లెనిన్ బహుమతి వచ్చిన సందర్భంగా ఇలా పేలిన్నారు ;

"ఆర్డర్ ఆఫ్ లెనిన్ బహుమతిని అక్కడ బ్రెజ్నెవ్‌గారు ప్రసాదించారు. ఇక్కడ రాజేశ్వరరావుగారు అందివచ్చుకున్నారు. ఈ యిద్దరూ కూడా లెనిన్‌కీ, మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతానికీ ద్రోహం చేసిన ప్రజద్రుహులే దీన్నిబట్టి లెనిన్ బహుమతికే గౌరవభంగం జరిగింది...

"ఇందిరమ్మ పార్టీయే సోషలిజం నిర్మిస్తూంటే, ప్రతిపక్షపార్టీ అంటూ యింకోటి ఉండాల్సిన అవసరమేముందని భారతదేశ పర్యటన సందర్భంగాబ్రెజ్నెవ్‌మహాశయుడు సెలవిచ్చారు '

మోటూరి వారి ఆదే వ్యాసంలో, హోలీ మిస్ లెనిన్ బహుమతిని తిరస్కరించాడని పేర్కొని, ఇంకా యిలా సెలవిచ్చాడు: "తిరుగు బాటు చెయ్యవద్దన్న సోవియట్ రివిజనిస్టు నాయకుల సలహాను త్రోసిరాజని, అమెరికన్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా వీర నియత్నాం మహానేత హోచిమిన్ విప్లవాన్ని విజయవంతంగా నిర్వహించాడు చివరకు హోచిమిన్‌ను ప్రస్తుతింపక, ఆయనకు సహాయం చెయ్యక తప్పనిసరి పరిస్థితి సోవియట్ రివిజనిస్టు నాయకులకు ఏర్పడింది "

మార్క్సిస్టుపార్టీ వారి పత్రిక బెంగాలీ రాష్ట్ర కమిటీ పత్రిక అయిన 'గణశక్తి' రాతలుకూడా మంచిఅసక్తికరంగా సాగాయి తన నవంబరు 6 వ తేదీ సంచికలోనే ఆ పత్రిక మొదటి పేజీలో సోవియట్ యూనియన్‌కు కుచకాంక్షలను, లోపలి పేజీల్లో సోవియట్ యూనియన్ "రివిజనిస్టు, సామ్రాజ్యవాద అనుకూల పాపాలు" పైన దుమ్మెత్తి పోసే వ్యాసాన్ని ప్రచురించింది మావోయిస్టుల దూషణ దోరణిని కూడా ఆ వ్యాసం ధోరణి మించిపోయింది

ఇదేమీ యాదృచ్ఛిక విషయం కాదు పొలిట్ బ్యూరో కుచకాంక్షల్లో సోవియట్ యూనియన్ ప్రగతి, పైనిక పాటవమూ ప్రస్తుతింపబడ్డాయి అయితే, సాంఘిక, రాజకీయ రంగాల్లో ఆ దేశం సాధించిన ప్రగతిని గురించి వల్లెత్త మాట కూడా పేర్కొనకుండా జాగ్రత్త వహించబడింది సోషలిజం ఎరిగిన చెంది కమ్యూనిజం స్థాపనకు పాతిపదిక ఏర్పడిన దేశంగాకాక శక్తి వింపన్నను ఎట్టిపట్టూ అయిన దేశంగా మాత్రమే సోవియట్ యూనియన్ అభివర్ణింపబడింది

సూటి ప్రశ్నలకు జవాబిస్తారా?

మార్క్సిస్టుపార్టీ నాయకత్వాన్ని ఈ క్రింది ప్రశ్నలకు సూటిగా జవాబిస్తారా అని సవాలు చేస్తున్నాం :

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ అనుసరిస్తున్న రాజకీయ ఎందా సోవియట్ యూనియనలోనూ, ప్రపంచంలోనూ కమ్యూనిస్టు ఉద్యమానకు తోడ్పడుతోందని మీరు విశ్వసిస్తున్నారా ?

ఈ ఎందా, ఈ నాయకత్వమూ లెనినిస్టు స్వభావం కలిగిఉన్నదని మీరు మీరు పరిగణిస్తున్నారా? లేదా?

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుత నాయకత్వం 'కృశ్చేవ్‌ను తొలగించి కృశ్చేవ్ రివిజనిజాన్ని" అనుసరిస్తున్నదంటే అంటూ మహాయిస్టులు చేసినఆరోపణను వెనకమీద బలపరిచారు, మీరిప్పుడుదాన్ని తడులుకుంటున్నారా ?

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంపట్ల, సామ్రాజ్యవాద - వ్యతిరేక ఉద్యమంపట్ల సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ వంతా రివిజనిజంనుండి విముక్తమైందని మీరిప్పుడు భావిస్తున్నారా?

మార్క్సిస్టుపార్టీ నాయకులను, పై ప్రశ్నలకు జవాబివ్వాల్సిందిగా వజాలు చేస్తున్నాం! కాని, వాళ్ళ అవకాశవాదం, అందుకు అడ్డువచ్చి తీరుతుంది కనుక, ఇన్నేళ్ళుగా వాళ్ళు బోధిస్తున్న సోవియట్ వ్యతిరేకత బండాతం బయట పడుతుంది. కాదంటే, జనాన్నాళ్ళు తమను మోసగిస్తున్నందుకు వాళ్ళ సామాన్య కార్యకర్తలు 'ఈకడు తుంకా, రోకలు తోకా" పీకేస్తారు! అందుకే యీ సంబూద్రిపాదిజం' — ఒక విధంగా కొసు ! మరో విధంగా కాదు! — అనేనాప్పుడు బేరం.

మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరో సోవియట్ యూనియన్‌కు పంపిన "ఉదా కాంక్ష" సందేశంలో మరో దాయణమైన విషయంకూడా వుంది ఒకవంక, బలహీన పడిన పొమ్రాజ్యవాదం 'సామనస్యం' గురించి మాట్లాడక గత్యంతరంలేనివరిస్థితిలో పడిందని అనేంటనే, ఆ దొర్భాగ్యపు సామనస్యవిధానమే చిలి, పైప్రపుల్లో హోరపరణామాలకు దారితీసిందని అపోర్కొంది. మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరో లో ని ప్రతీహారఉద్యమానికి వ్యతిరేకంగా "తిరుగుదాడి"ని ప్రారంభించడంలో కాంగ్రెస్ జాస్యాన్ని మార్క్సిజం - లెనినిజం అనుసరించే వారు విమర్శిస్తారని ఎవరైనా అనుకుంటారు. అట్టే అలాంటి దేమీలేదు. తిరుగుదాడి పేరు చెప్పి మార్క్సిస్టులకు రేట్లు పెంచేపని జరుగుతున్నాయి.

వాళ్ళ దృష్టిలో "సినజైన విప్లవ ప్రతీహారతులు" కాంగ్రెస్‌వాళ్ళు! ఆర్.ఎస్.ఎస్. వాళ్ళు, ఆనందమార్గీయులు, అభివృద్ధి విరోధక నిరంకుశవాదికారులు, భూస్వాములు, గుత్త పెట్టుబడిదారులు, జనసంఘ్ వాళ్లు, స్వతంత్రపార్టీ వాళ్ళతోబాటు, వారితో కుమ్మక్కయ్యే కాంగ్రెస్‌లోని మితవాదులు తంతలు కొట్టుకోవడానికి ఐదారు కంటే వేరే ఏం కావాలి? అడుగంటిన జాతీయలో అతివాద అవకాశవాదానికి, అదనంగా విప్లవ ప్రతీహారానికి తోడ్పాటుకి ఐదారుకంటే తక్కువని ఉదాహరణ మరేం కావాలి?

కేరళ పరిణామం యీ విషయాన్ని మరింత స్పష్టంగా బయటపడ్డాయి. తన ప్రజా వ్యాప్తి "విముక్తి పోరాటం" విపవ మైపోవడం, "పాదరక్షల బుట్ర' భగ్నం కావడంతో సంబూద్రిపాద్ తుదకుంగుమరింత విజృంభించింది విజ్ఞులు కానవ పడ్డ మోదంతో తట్టాలై పోవడంతో, ఆయన ఇక నేం చేస్తాడు "అన్యథా శరణమ్ నాస్తి, త్వమేవ శరణమ్ మమ అంటూ, "సినజైన విప్లవ ప్రతీహారతో" కాంగ్రెస్ ప్రభుత్వపు డైరెక్టు ఏలెంపైన గవర్నరు దగ్గరకు పడుగెత్తి, కానవ పత్ర ఆమోదించిన బిల్లులపై సంతకాలు పెట్టి ఆమోద ముద్ర వెయ్యవద్దని విజ్ఞప్తి రూపంలో వేడుకున్నాడు.

ఓహో ఏమి 'విప్లవ' సాహసం!— ఎన్ను కోబడిన కానవ సభకు కాదని, ఎంపిక చెయ్యబడిన గవర్నరుకు వేడికోలు! కె ఏ. "పార్టీరహిత ప్రజాస్వామ్యం" కావాలంటే, ఆయనగారి శిష్యరికాన్ని కొత్తగా చేపట్టిన సంబూద్రిపాద్ మహోదయుడు "గవర్నర్ ప్రజాస్వామ్యం" కావాలంటూ గుడువను మించిన శుష్క దయ్యాడు ! 'పెక్కు భంగులు విపేక్షభక్ష సంపాతముల్' అన్నాడు భర్తృహరి వాటన్నింటినీ కూడా మించిపోయాడిప్పుడీ సంబూద్రిపాద్‌గారు.

ఈ సందర్భంగా ఒకవాస్తవాన్ని గుర్తించడం అవసరం. మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరో సంబూద్రిపాద్‌ను పూర్తిగా బలపరుస్తోంది. అదొక ప్రకటనచేసింది అగ్రకక్షన సమంబరు 3 వ తేదీ పీపుల్స్ ధెమొక్రసీలో ప్రకటింపబడిన మరో 'అనామక' వ్యాసంలో ఉదహరింపబడింది అందులో మార్క్సిస్టు పార్టీ, కేరళ కాంగ్రెసూ కలసి "ప్రస్తుత ప్రభుత్వ స్థానంలో ప్రజల హక్కులను కాపాడే ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడేందుకొక పాదనంగా వినియోగపడే ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యాలి' అని పేర్కొంది

అంటే ఏదో ఆర్థిక సమస్యలపై పోరాడటంగాని, ప్రజల దైనందిన జీవితపై పోరాడటంగాని కాదన్నమాట! మితవాద అభివృద్ధివిరోధకశక్తులతో ప్రభుత్వ స్థానం పొత్తు పెట్టుకోవాలిందిగా మార్క్సిస్టు పార్టీకి పొలిట్ బ్యూరో ఆదేశమన్నమాట

ఆ వ్యాసం మరో అంశాన్ని కూడా నొక్కి చెప్పింది. కేరళ కాంగ్రెసుకూడా, 'ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక కాంగ్రెసుతో ఎటువంటి సంబంధమూ పెట్టుకోనన్న అచ్చితమైన వైఖరి తీసుకొంది... ప్రజా వ్యతిరేక ఐక్య సంఘటనమ గద్దె దింపడం, కానవసభ రద్దు, కొత్త ఎన్నికలూ "

అనామక వ్యాస రచయితకు ముస్లిం లీగ్‌లో చీలిక వస్తుందన్న ఆశాభావం ఉంది. ముస్లింలీగ్ నాయకత్వంలోని గణనీయమైన విభాగం కాంగ్రెసుతో పొత్తుపెట్టుకొని లీగ ప్రస్తుత ధోరణికీ, ఐక్యసంఘటనలో కొనసాగడానికి వ్యతిరేకంగా ఉన్నదనికూడా ఆయనగారి అంచనా

'కాంగ్రెసుతో ప్రస్తుతం తమ పెట్టుకొన్న అవగాహన పొత్తునుండి బయట పడ్డాక కమ్యూనిస్టుపార్టీకికూడా ఎర్పడబోయే దామవక్ష ప్రజాతంత్ర సంఘటనలో చేరవచ్చు నని కూడా ఆయనగారు ఘనంగా చెప్పుకున్నారు

కాంగ్రెస్ - వ్యతిరేక పేర, సంఘటన రూపొందించే ఎత్తుగడవంతాకాక మరేమిటిది? ఇది సంస్కరణవాదం (పైకానుతో పైనా కలిసి ఎలాగో ఒకలాగ ఎన్ని కల్లో విజయం సాధించాలి!) ఆర్థికవాదం (గమ్యం, లక్ష్యంలేకుండా పైకానుతోనైనా కలసి, పైన పేర్కొనబడిన సంస్కరణవాద ఆశయ సాధనకు వీలుగా పోరాటం) కాక వేరేమిటిది ?

"అఖిలభారత స్థాయిలో జయప్రకాశ్‌తో కలుస్తాం"

సుందరయ్యగారు కొన్ని వారాలకు ముందే యీ ఎత్తుగడ పంథాను తల్లగా బయట పెట్టాడు జయప్రకాశ్‌తో తన మంతనాల అనంతరం సెప్టెంబరు 29'వ తేదీ పీపుల్స్ డెమొక్రసీ సంచికలో ఆయన ఇలా రాశాడు

వీహారులో మన పార్టీకి ఉన్న బలమంతటినీ కూడగట్టుకొని శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తోను సోషలిస్టు పార్టీతోను తరక నామవక్ష, ప్రజాతంత్ర శక్తుల తోను కలసి మనం పోరాడుతాం .. వీహారు ప్రజా ఉద్యమాన్ని ఉత్కృతం చెయ్యడంలో కలసికట్టుగా, సహకరించి వని చెయ్యడం ద్వారానే, అక్కడే కాకుండా, అఖిల భారత స్థాయిలో కూడా మరింత ఉత్కృతి అభివృద్ధి, సమన్వయ కార్యాచరణా సాధ్యమవుతుంది." (ఉటంకింపు నాది)

వీటన్నింటినిబట్టి తెలుగులేని ఒక నిర్ణయానికి రావడం సాధ్యమవుతోంది : మార్క్సిస్టుపార్టీ అతివాద అవకాశవాదం వేరుగా దాన్ని మావోయిజం దిశగా తీసు కెళ్తోంది. ప్రపంచ స్థాయిలో మావో చేసినదాన్నే, మార్క్సిస్టుపార్టీకి చెందిన కోటా మావోలు మన దేశంలో చెయ్యాలనుకొంటున్నారు.

(న్యూఏజ్ 17-11-74)

గుంటూరునుండి విశాఖ మహాసభకు ప్రత్యేక బస్సు

గుంటూరు, నవంబరు 20

విశాఖపట్నంలో జరిగే ప్రథమ కమ్యూనిస్టుపార్టీ మహాసభకు ఈ నెల 28 వ తేదీ ఉదయం 8 గంటలకు గుంటూరు మల్లయ్య లింగం భవనంనుండి ప్రత్యేకబస్సు బయలు దేరుతుందని జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వల్లూరి గంగాధరరావు తెలియచేస్తున్నారు.

జిల్లానుండి మహాసభకు బస్సులో రాదలచిన ప్రతినిధులు రానుపోను ఛార్జీలు క్రిందట తీసి అను 28 వ తేదీ సాయంత్రం లోగా చెల్లించాలని అయన తెలియజేశారు.

పాంట్లు చోరీ

డెహ్రాడూన్ నవంబర్ 20

ఇక్కడి అమెరికన్ క్లబ్‌లో 12 మంది పాంట్లూ, బాటిళ్ళలో వర్షాలు, దబ్బులూ పోగొట్టుకోవడంతో దబ్బూపోయి కలిపట్టి నట్టయింది.

మొన్న క్లబ్‌లో కార్డులు ఆట జోరుగా సాగుతుండగా కాలోయ్‌లాంటి ముసుగు వీరు లిద్దరు లోపలికి చొచ్చుకొచ్చారు. తుపాకుల్తో బెదిరించారు. ఆడుకుంటున్న 12 మందిని గోడకేసి తిరిగి పాంట్లు, విప్పాలన్నారు. వాళ్ళు విప్పేశారు. పాంట్లూ వాళ్లన్నీ ఒలుచుకుని దొడ్డిదారినుండి ఇద్దరూ అంతర్ధాన మయ్యారు అట అగిపోగా, పాంట్లూ వాళ్ళమూతోగా మొత్తం 879 రూపాయల్లు పోయాయి

కిరోసిన్ కొరత లేదని అధికారి ప్రకటన

బెంగుళూరు, నవంబరు 20

ప్రస్తుతం కిరోసిన్, వంటగాసి కొరత లేదని, పాటి పరవరా పరిస్థితి గణనీయంగా మెరుగుపడిందని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ దక్షిణ ప్రాంత మేనేజరు శ్రీ సి వై. మి రావు నేడిక్కడ అన్నారు

రాష్ట్ర వ్యాప్తంగా కిరోసిన్ పరవరా అన్ని అంశాలు విధింపబడనిన అవసరం ఇప్పుడిక లేదన్నారు

వంటగాసి పరవాపరిస్థితి చాలావరకు తృప్తికరంగా వుందన్నారు.

సభలు- సమావేశాలు

మద్రాసులో తెలుగు పరిషత్ మందిరం 12 వ వార్షికోత్సవం నవంబరు 24 వ తేదీ ఉదయం గం. 9 00 లకు అయినవరం (మద్రాసు)లోని సాయి సి యిఎ ఆర్‌లో జరుగుతుంది

రేడియో

శనివారం నవంబరు 23

శక 1896 ... అగ్రహాయన 2

హైదరాబాద్ - (ఎ)

400.4 మీ (7140 కిలోహెర్జ్)

6.10 భక్తిరంజని నామ రామాయణం 7.15 సంగీతశిక్షణ: 7.30 చిత్రసీమ- అంతా మన మంచికే, దెవుడు చేసిన మనుషులు, అవకాశ: 8.20 కర్ణాటక సంగీతం: 12.00 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు: 1.10 చిత్రసీమ- తులసి, తులాభారం (పేరుడు - పెళ్ళిళ్ళు, దొరబాబు 2 10 లలిత సంగీతం. చిత్తరంజన్, పైదేహి, వసంత, మల్లిక్, బృందాగానం: 8 00 మీరు కోరిన పాటలు: 8.15 నాటిక, 9.30 అలిత భారత సంగీత కార్యక్రమం: 11 00 ప్రసార సమాప్తి.

విజయవాడ

357 1 మీ (1380 కిలోహెర్జ్)

6.05 భక్తిరంజని: దేశభక్తి గీతం, వేంకటేశ్వర గద్యం, అన్న మా దాయ్య కృతులు: 7 1o సంగీత శిక్షణ- పిరియర్డ్ 6: 7.45 రంగస్థలి: 11 4o చిత్ర తరంగిణి - దెవుడు చేసిన మనుషులు, వల్లెటూరి బావ, విచిత్ర వివాహం వింత కుటుంబం: 12 00 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు: 12 40 'తమస కథానిక 1.20 లలిత సంగీతము - పి పద్మనాభాచార్యులు: 1.30 కల్పలత: 2 10 శిష్టు శ్రీరామశాస్త్రి. వీణ: 8 20 చిత్ర తరంగిణి. దేవీ లలితాంబ: 8.20 లలిత సంగీతము- పి పద్మనాభాచార్యులు: 8 15 కథా బబ్బు - నాటిక, 9.30 అలిత భారత సంగీత కార్యక్రమం 11.00 ప్రసార సమాప్తి

పెడ్యూలు కులాల అభివృద్ధికి వ్యవస్థాపరమైన మార్పులు

రాజ్యసభలో సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, నవంబరు 20

షెడ్యూలు కులాలు, తెగలకు న్యాయం జరుగుతుందనుకునేలా దేశ సామాజిక ఆర్థిక వ్యవస్థలో తీవ్రమైన మార్పులు తేవాలని నేడు రాజ్యసభలో సభ్యులు పట్టుపట్టారు.

1971-72, 1972-73 సంవత్సరాలకు సంబంధించిన షెడ్యూలు కులాల, తెగల కమిషనర్ నివేదికపై జరిగిన చర్చలో శేషయం వరిపాలనా సంబంధమైన మార్పులు లేక విధుల పెంపువలన షెడ్యూలు కులాల, తెగల అభివృద్ధిలో ఆశించిన ఫలితాలు లభించ లేదని అన్నారు

సామాజిక ఆర్థిక వ్యవస్థలో తీవ్రమైన మార్పులు జరగనిదే తీసుకొన్న చర్యలు కృతకాలుగానే తెలిపారు

దేశంలో 22 శాతంగా వున్న షెడ్యూలు కులాల, తెగల దుస్థితి జీవన పరిస్థితులు స్వాతంత్ర్యం వచ్చి 27 ఎండ్లు అయినా తొలగిపోనందుకు సభ్యులు విచారాన్ని వ్యక్తంచేశారు

పేదిశేషు సభ్యులు శ్రీ వాగప్ప అల్వా మాట్లాడుతూ యీ నివేదిక ప్రతుత్వంపైనా, సామాజిక ఆర్థిక వ్యవస్థపైనా చేసిన పేరా లోచన పత్రంగా వుందని అన్నారు

ఈ పరిస్థితికి అధికారంలోవున్న పార్టీని, రాజకీయపార్టీల నాయకుల్ని తప్పు పట్టాల్సి వుందని అన్నారు

షెడ్యూలు కులాల, తెగల క్యాబినెట్ మంత్రి హోదాలో ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎస్. ఆర్. చౌదరి మాట్లాడుతూ శేషయం ఒక మంత్రిత్వశాఖను, క్యాబినెట్ మంత్రిని ఏర్పాటు చేసినందు వలన గుణాత్మకమైన మార్పులు రాలేవని, సామాజిక ఆర్థిక వ్యవస్థలో తీవ్రమైన మార్పులు తేవాలని అన్నారు.

భూసంస్కరణలను సక్రమంగా అమలు జరపడంలేదని ఆయన అన్నారు.

జఠిన వర్గాలకు సహాయ పడేందుకు సమాజాభివృద్ధి పథకాల్లో సమన్వయపద్ధతి వుండాలని కోరారు

పైనిక దళాలోను, ప్రయివేటు రంగ సంస్థల్లోను షెడ్యూలు కులాలకు, తెగలకు రిజర్వేషన్లు వుండాలని దివిజన్ పార్టీ సభ్యులు శ్రీ ఎస్. హెచ్. బుందారి కోరారు.

షెడ్యూలు కులాల, తెగల సంక్షేమానికి నిర్దేశించిన నిధులను ఆసనంగా నియమించే విధంగా ప్రభుత్వ చేస్తున్నదని కాంగ్రెసు సభ్యులు శ్రీ గియాన్ చంద్ విమర్శించారు.

బీహార్ ఉద్యమంలో మతోన్మాద శక్తులు

న్యూఢిల్లీ, నవంబరు 20

మహాత్మా గాంధీ హత్య అనంతరం శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిషేధింపబడని కోరిన మతోన్మాద శక్తులే ప్రస్తుతం ఆయన నిర్వహిస్తున్న బీహార్ ఉద్యమం వెనుక వున్నాయని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. కె బరువా నేడిక్కడ అన్నారు

పాసిస్టు వ్యతిరేక పార్లమెంటరీయన్ సదస్సు విస్తృత సమావేశంలో మాట్లాడుతూ బీహార్ ఉద్యమం వెనుకవున్న ప్రధానమైన శక్తులు ఆర్ యస్ యస్, జనసంఘ్‌లేనని చెప్పారు. ఉద్యమంలో యితర పార్టీలకు రాజకీయ పలుకుబడి, శక్తిలేదని శ్రీ బరువా అన్నారు.

'జయప్రకాశ్‌నారాయణ్ సర్కారును నగరాల్లో, గ్రామాలలో, పొలాలలో పీడులలో, దేశమంతటా ముట్టడించి బీహార్‌లో ఎదుర్కొంటాం"అని శ్రీ బరువా ప్రకటించారు

ఈ సదస్సులో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రుంద్ర రాజేశ్వరరావు కూడ ప్రసంగించారు. ఆయన ప్రసంగం వివరాలు అందలేదు.

విదేశీ సంస్థల పెట్టుబడులలో అవకతవకలు

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 20

ప్రస్తుతం పెట్రోలు కమిటీ ముందున్న విదేశీ మారకద్రవ్యం సవరణ బిల్లులో, భారతీయ విదేశీ సంస్థల పెట్టుబడులు పెట్టడంలో అవకతవకలు జరుగకుండా చూచేందుకు కొన్ని చర్యలు తీసుకోవటం జరుగుతుందని నేడు లోక్‌సభలో ఎర్రకోటల శాఖ సైభ మంత్రి శ్రీ వి. సి. మోర్యా హామీ ఇచ్చారు.

కార్పొరేట్ పైన్, కోకోకోలా ఎక్సపోర్ట్ కార్పొరేషన్‌లకు అడ్‌హాక్ లైసెన్సుల మంజూరుకు సంబంధించిన సభలో అర్థగంట పాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ మోర్యా కొన్ని విదేశీ కంపెనీలు స్వల్ప పెట్టుబడితో అధిక లాభాలను తరలించుకు పోయాయని అంగీకరించారు ఈ సమస్యను శ్రీ మధులిమాయే సభలో ప్రస్తావించారు.

కోకోకోల ఎక్సపోర్ట్ కార్పొరేషన్ కు చెందిన 31 ఫ్యాక్టరీలలో 1,60,000 మంది ఎనిమిదన్నారు వీటిలోని ప్రభుత్వం రు. 10 కోట్ల ఎక్విటీ షేర్యూటీని కొనుగోలు చేస్తుంది. అడ్‌హాక్ లైసెన్సుల విధానాన్ని అప్పుడు ఈ అంశాలను దృష్టిలో ఉంచుకోవటం జరిగిందా అని శ్రీ మధులిమాయే అన్నారు

అత్యంత విలువైన విదేశీ మారకద్రవ్యాన్ని, కోకోకోల కవరపరైన పదార్థాలను దిగుమతి చేసుకునేందు కనుగుణంగా వస్తువు అతను ప్రతుత్వాన్ని కోరారు.

ఇంధన సంకోభంపై అమెరికా ప్రతిపాదనకు జపాన్ అంగీకారం

టోక్యో, నవంబర్ 20

ఇంధన సంక్షోభాన్ని అరికట్టేందుకు కిసింగర్ చేసిన ప్రతిపాదనతో సూత్రప్రాయంగా ఏకీభవిస్తున్నామని జపాన్ ప్రధాని తనాకా, అమెరికా అధ్యక్షుడు ఫోర్డుకు చెప్పారు.

అయితే రెండు దేశాల మధ్య ఇనియోగంలో ఉన్న శేషాలను అమెరికా గమనించాలని తనాకా చెప్పారు. ఈ సంవత్సరాంతంలోగా ఆర్థికవృద్ధి చెందిన దేశాలు రోజుకు 80 లక్షల బారెల్స్ మేరకు ఇప్పు తగ్గించాలని, 2500 కోట్ల రుణం ఏర్పరచి అయా దేశాల దిగుమతి బిల్లు పూడ్చాలన్నది కిసింగర్ ప్రతిపాదనలో ప్రధానాంశం.

ఆహారం కోసం అమెరికాపై ఆధారపడకూడదని తనాకా అన్నారు. జపాన్ రేపటికి వచ్చే ముందు అమెరికా యుద్ధ నౌకలు అణ్వాయుధాలను దింపాయన్న విషయం కూడా చర్చించబడింది. అయితే 1960 అమెరికా-జపాన్ భద్రతా ఒప్పందమే రెండు దేశాల సంబంధాలకు కీలకమైందిగా ఉంటుందని వారు ప్రకటించారు.

అణ్వాయుధాలను జపాన్ వారు ముఖ్యంగా వొప్పుకుంటున్నారన్న విషయాన్ని భోర్డు అర్థంచేసుకున్నారని కిసింగర్ చెప్పాడు

ఈ విషయంలో ప్రత్యేక సమస్యలు తలెత్తితే తానూ, విదేశాంగమంత్రి తోషియో కిమురా చర్చిస్తామన్నారు.

భారత్ - పాక్ తీర్మానాలు రెండు ఆమోదం

ఐ. రా. స, నవంబర్ 20

అణ్వస్త్ర రహిత మండలం ఏర్పాటుపై భారత్ - పాకిస్తాన్‌ల ప్రతిపాదించిన రెండు తీర్మానాలను ఐక్య రాజ్య సమితి రాజకీయ కమిటీ నేడు ఆమోదించింది.

అయితే భారత తీర్మానానికి పాకిస్తాన్‌కు అభించినదానికన్న అధిక ఓట్లు ఎక్కువగా వచ్చాయి.

తర్పుద్వారా ఒకే తీర్మానం ప్రవేశపెట్టేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమవటంతో రెండు తీర్మానాలను ఓటింగుకు పెట్టటం జరిగింది.

ఆసియాలోని రగిన ప్రాంతంలో అణ్వస్త్ర రహిత మండలాన్ని ఏర్పాటు చేయాలని భారత్ తీర్మానం కోరగా దక్షిణాసియాలోనే అణ్వస్త్ర మండలం ఏర్పాటు చేయాలని పాకిస్తాన్ తీర్మానం కోరింది.

కమ్యూనిస్టు పార్టీ పురోగమనాన్ని అపడం ఎవరితరమూ కాదు

రఘువాధపాలెం సభలో శ్రీ రజబ్ అలీ హెచ్చరిక

ఖమ్మం, నవంబరు 21

దేశంలోనూ ముఖ్యంగా ఖమ్మంజిల్లాలో పేద ప్రజల పక్షాన నిలచి పురోగమిస్తున్న కమ్యూనిస్టుపార్టీని అడ్డుకోవడం ఎవరితరమూ కాదని ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు నాయకులు శాసనసభ ఉప నాయకులు శ్రీ మహ్మద్‌రజబ్ అలీ కాంగ్రెస్ పదవిత్వర్గాలను హెచ్చరించారు.

ఖమ్మం జిల్లా కామ, రమణాదపాలెం గ్రామంలో యీ నెల 17 వ, తేదీన జరిగిన గొప్ప బహిరంగసభలో ఆయన ప్రసంగించారు సభకు ముందుగా ఎర్రజండాలు పరిచిన 'జనసేవాదళ్' వలంటీర్లు ముందు నడువగా వేలమంది విద్యార్థులు, చిన్న రైతులు, యువకులు వారి వెనకాల నడుస్తూ గొప్ప ఊరేగింపు జరిపారు గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ కార్యదర్శి శాఖాకమిటీ కార్యవర్గ సభ్యులు శ్రీ మద్దినేని కోటయ్య శాఖాకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పాటిపల్లి పుల్లయ్య, జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ వి సూర్యనారాయణలు ఊరేగింపుకు నాయకత్వం వహించారు

-తరువాత జరిగిన బహిరంగసభలో నాల్గు వేల మంది ప్రజలు పాల్గొన్నారు. సభకు గ్రామ రైతు శ్రీ తక్కెళ్ళపాటి అక్కయ్య అధ్యక్షత వహించారు. కొలుపు గ్రామ పార్టీ శాఖ కార్యదర్శి శ్రీ మద్దినేని కోటయ్య, బహిరంగసభ ఉద్దేశ్యాన్ని తెలుపుతూ నాయకులను పూలమాలాంకృతులను గావించారు.

కొలుపు శ్రీ రజబ్ అలీ ప్రసంగిస్తూ గత 27 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెసు తన దివాళాకోరు పరిపాలనం ఎరిపంగా కోట్లాది ప్రజలను దారిద్ర్యంతో కృంగిపోతున్నారని మన జాతీయ సంపదనంతా దోచుకుపోవున్న గుత్తపెట్టుబడిదారులను ప్రభుత్వంలో నేటికి ధనవంతులు, భూస్వాములు గుత్తపెట్టుబడిదార్లు ప్రాబల్యం వున్నందువల్లనే దీనికంతా అలా అడ్డగతపాలైందని తెలుపుతూ యీ నాడు యీ ప్రభుత్వంపైన అశేష ప్రజాపోషకం అగ్రహపేతులై వున్నారన్నారని ప్రజల్లో కలిగే యీ ఆందోళనతో వున్న మితవాద, మరవాద అవివృద్ధివిరోధ శక్తులు అనూహ్యంగా తీసుకొని దేశంలో పాసిస్టు పాలనను తెచ్చేందుకుకుట్రలు పన్నుతున్నారు. దానికి నాందిగా యీ నాడు నీహోదాలో జరుగుతున్న జయప్రకాశ్ ఉద్యమాన్ని వివరిస్తూ దాన్ని తుడిచి పెట్టేందుకు కమ్యూనిస్టు పార్టీ పూనుకొని లక్షలాది ప్రజలను సమీకరిస్తున్నదని, ఇలాంటి పాసిస్టు ఉద్యమాలు ఇతర రాష్ట్రాలకు కూడా వ్యాప్తి జరక్కుండా భారత కమ్యూనిస్టుపార్టీ అడ్డుకుంటుందని వివరించారు

శ్రీ రజబ్ అలీ తన ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ దేశపరిస్థితి ఇలా వుండగా ఎవరా పక్షాలో వున్ని కాంగ్రెసు యీ నాడుదేశంలో పేద ప్రజల సమస్యలైన కేంద్రీకరించబడుతూ కమ్యూనిస్టుపార్టీ పురోగమనాన్ని అడ్డుకోవడం ఎవరితరమూ కాదని హెచ్చరిస్తూ గత 20 సంవత్సరాలుగా యీ ప్రాంతంలో పేద ప్రజల తరపున కమ్యూనిస్టుపార్టీ నిలబడి నడిపిన పోరాటాలను మరోసారి జ్ఞప్తికి తెస్తూ యిప్పటిలాగానే పేద ప్రజలంతా కమ్యూనిస్టుపార్టి వెనకాల సమీకృతులై భూమి కోసం భుక్తికోసం యీ ప్రభుత్వంతో పోరాడి రమ హక్కుల్ని పొందుకొనుటకు ముందుకువస్తూ యీ జిల్లాలో బలమైన కమ్యూనిస్టుపార్టీ ఉద్యమ నిర్మాణాన్ని కొనసాగించాలని, రైతు, కూలి, సామాన్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు

తరువాత జిల్లా వ్యవసాయకార్మికసంఘ కార్యదర్శి శ్రీ వి సూర్యనారాయణ గ్రామీణ ప్రాంతాలలో సంఘ విద్రోహులుగావంచే అరాచక శక్తులను పేదప్రజలంతా ఎదుర్కొంటూ సంఘటితంకండి ప్రజాసంఘాలను పటిష్టపరచం చేయాలన్నారు యీ సంవత్సరం జిల్లాలో 60 వేల మంది వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం చేర్చింది దానిలో భాగంగా యీ గ్రామంలో వేలమందికిపైగా వ్యవసాయ కార్మికసంఘంలో ఎక్కువగా చేరాలన్నారు అలాగే రైతులు కూడా రైతు సంఘాన్ని బలపర్చుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు

తరువాత ఖమ్మం జిల్లాకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పాటిపల్లి పుల్లయ్య కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని వివరించారు

తరువాత ఖమ్మం ప్రజానాట్యమండలి తరపున బుర్రహోన్ పుం విద్యార్థులు, యువకులు "సంఘం మారాలి" అనే నాటిక ప్రదర్శించారు శ్రీ వసంత శేషయ్య "జాబ్ పిలియుద్ధం" బుర్రకథ చెప్పారు వివరితమైన తలిపిస్తున్నప్పటికి రాత్రి 8 గంటలదాకా ప్రజలంతా ప్రశాంతంగా కూర్చొని సభను జయప్రదం చేశారు

(మి. మి.)

కొంతమంది కాంగ్రెస్ ఎం.పి.లతో జయప్రకాశ్ మంతనాలు

న్యూఢిల్లీ, నవంబరు 20

జయప్రకాశ్ గౌరవార్థం కాంగ్రెసు పార్లమెంట్ సభ్యులు శ్రీ చంద్రశేఖర్ ఏర్పాటుచేసిన టీపార్టీ సందర్భంగా హోటల్ 60నుండి కాంగ్రెసు పార్లమెంట్ సభ్యులు యితరులు బీహార్ పరిస్థితిపై మంతనాలు జరిపారు

పాట్నానుండి వేడిక్కడకు వచ్చిన శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ రేపు నిందిశేట్ నాయకులు శ్రీ కామరాజ్, ఆశోక్ మెహతా, జనతాపక్ష నాయకులు జాక్ పాయ్, మార్క్సిస్టుపార్టీ నాయకులు సుందరయ్య, రామమూర్తి, సుందరయ్య, భారతీయ లోక్‌దళ్ నాయకులు నీలం మోడీలతో సంప్రతింపులు జరుపుతారు

చంద్రశేఖర్ యిచ్చిన టీపార్టీ అనంతరం పలువురు ప్రశ్నలు వేసుకోవటం జరిగింది. ఆ తర్వాత శ్రీ జయప్రకాశ్ ఒక సోపాలో కూర్చున్నారు. టీపార్టీ అధ్యక్షులు జయప్రకాశ్ కూర్చున్న గదిలోకివెళ్ళి తివాచీమీద కూర్చున్నారు

మొదట పార్లమెంటు సభ్యులు శ్రీ హరికిషోర్‌సింగ్ జయప్రకాశ్ నారాయణ్‌తో ఒక ప్రశ్న అడిగారు.

ప్రశ్న పూర్తవకముందే యిక్కడ రాజకీయాలు మాట్లాడనని శ్రీ జయప్రకాశ్ అన్నారు. ఆ సమయంలో ఒక మూలన కూర్చునివున్న శ్రీ మతి లక్ష్మీకాంతమ్మ మాట్లాడుతూ "నవంబరు 4వ తేదీ లాఠీ ధార్జీలో మీకు గాయాలు తగిలినందుకు చాలా బాధపడుతున్నాను అందరి తరపున క్షమాపణలు చెపుతున్నాను" అని అన్నారు.

కొంతసేపు తర్వాత శ్రీ సింగ్ తిరిగి తమ ప్రశ్నను వేశారు దానికి సమాధానమిస్తూ ఉద్యమం పూర్వాపరాలను జయప్రకాశ్ వివరించి, యిక యిది దీర్ఘకాల పోరాటమని, యిందులోవున్న సమస్యలను "మీరే తీవ్రంగాఆలోచించాలి 'అని అన్నారు

బీహార్, అలాగే మొత్తం దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రధానమంత్రిని కలుసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని శ్రీమతి జారశేశ్వరిసిన్హా విజ్ఞప్తి చేశారు

దీనికి కొనసాగిస్తూ శ్రీమతి గాంధీ లేక ఆమె తరపున మరెవరినైనా కలుసుకునేందుకు తాను సిద్ధమేనని శ్రీ జయప్రకాశ్ అన్నారు నన్ను కలుసుకోవాలని అనిత కోరితే నేను ఎలా నిరాకరించగలను. ఆమె ప్రధాన మంత్రి!"

'ఏది ఏమైనా అటువంటి మూడవ నాకెందుకు చేయాలి. శాసనసభను రద్దు చేయండే, గవర్నర్ మంత్రివర్గం రాజీనామా చేయండి పలప్రదమైన నిరసన (తర్పులో) కస్తుందని ఆశించవలసినదే లేదు" అని శ్రీ జయప్రకాశ్ అన్నారు

బీహార్‌కు చెందిన మరో పార్లమెంట్ సభ్యులు జయప్రకాశ్ వద్దకు 'మీ అంతటి వ్యక్తి బీహార్‌లో జరిగేదానినే ఎట్టించుకుంటుంటే, నిర్వహించబడవలసిన పాత్ర పార్టీ నిర్ణయించి మమ్మల్ని ఇరకాటంలో పెడుతుంటే మేము ఏమిచేయాలో చెప్పండి" అంటూ, "సలహా యివ్వండి" అని విజ్ఞప్తి చేశారు

90 శాతం మంది పార్టీ సహచరులు మమ్మల్ని గౌరవిస్తున్నారు ప్రధాన మంత్రికి మీకు మధ్య జరగనిదానిని కొరుకుంటున్నారు. మిగిలిన ఏది శాతంమందే సంపూర్ణ కాలాంటున్నారు

అనితి తొలగించు విద్యా విధానం లోను ఎన్నికలలోను సంస్కరణలను అత్యధికులు బలపరుస్తున్నారు. అయితే శాసనసభరద్దు డిమాండ్ మమ్మల్ని ఇరకాటంలో పెట్టింది. పార్టీలోని వారిలో ఎక్కువమంది ఎన్నికల్లో పోటీచేసేవారే. మమ్మల్ని మీరు వ్యతిరేకిస్తారు" అంటూ ఆ పార్లమెంట్‌లో ప్రసంగించారు

జయప్రకాశ్ సమాధానం; మీకు నేనేమి సలహాయివ్వగలను. తనపరిస్థితులను పరిష్కరించుకోవలసింది మీరు. మీకు ధైర్యం వుండాలి, కార్యాలు చేపేందుకు సిద్ధంకావాలి చిక్కెమిటంటే మీలో ఎక్కువమంది పదవీకాంక్షఎపులే మీరు యిప్పుడు చెప్పింది చాలా ఆశ్చర్యం కెప్పాడు గత నెల రోజులుగా పాట్నాలోను, బీహార్‌లో జరిగిన దేమిటో తెలిసినా ఏ కాంగ్రెసువాదికి ఆ విధంగా చెప్పేందుకు నోడురాదు

నవంబర్ 4వ తేదీవ్యాత్ర చాలా మందులు జరిగాయి ప్రజల శాంతియుత ప్రదర్శనను శ్రీ గవూర్, ఆయన ప్రభుత్వం నిరోధిస్తే అదేమి ప్రజాస్వామ్యం, ఇప్పుడు యీ పెద్ద మన మలే నేను ప్రజాస్వామ్యం గురించి బోధలు చేయాలనుకుంటున్నారు

దానికి శ్రీ నారాయణ్ సమాధానమిస్తూ "నీదంతటికి వ్యక్తిగతంగా నేనే కారణమని మీ వుద్దేశం. అసలు ప్రధాన సమస్య ఏమిటంటే కాంగ్రెసుపార్టీలో యీ రోజు కొద్ది మందికే మాట్లాడే ధైర్యం వున్నది" అన్నారు

దినేష్‌సింగ్ విందు

ఇందిరాశేఖర్ టీ పార్టీ తర్వాత మాజీ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ రాత్రికి శ్రీ జయప్రకాశ్‌కు విందు ఏర్పాటు చేశారు.

విందు సందర్భంగా వీరిద్దరు చాలసేపు మంతనాలు జరిపారు ఈ చర్చలు జరుగుతున్నప్పుడు అక్కడెవరూ లేరు

విందుకుముందు శ్రీ దినేష్‌సింగ్ ప్రధాన మంత్రిని కలుసుకున్నారు

టీపార్టీకి హాజరయిన వారిలో అంగేశన్, సుమిత్రా మహాజన్, నిజాం మిశ్రా, డి యిన్. తివారి, ఓంప్రకాశ్‌సింగ్, భారతేశ్వరి పాండే, యం పి. శుక్లాలున్నారు.

భారత-శ్రీలంకలమధ్య విస్తృత సహకారానికి అవకాశాలు

శ్రీ చావన్ వెల్లడి

కొలంబో, నవంబరు 20

భారత శ్రీలంకలమధ్య వివిధ రంగాల్లో విస్తృత సహకారానికి అవకాశాలున్నాయని విదేశాంగమంత్రి శ్రీ చావన్ అన్నారు

శ్రీలంక బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పైవిధంగా అన్నారు.

పరస్పర ప్రయోజనాల కోసమే కాక ఈ ప్రాంతంలో శాంతి భద్రతల సుస్థిరతకు కూడా ఉభయదేశాలమధ్య విస్తృత సహకారానికిఅవకాశాలున్నాయని ఆయన అన్నారు.

ఉభయ దేశాలమధ్య ప్రస్తుతం వాణిజ్య ఆర్థిక రంగాల్లో వున్న సహకారంపట్ల సంతృప్తి వ్యక్తంచేశారు.

హిందూమహాసముద్రాన్ని శాంతి మండలంగా వుంచే సమస్యపై తాను ప్రధానంగా శ్రీలంక ప్రధానితో చర్చించానని, అమెతో తర్చించిన ప్రధాన అంశాల్లో అది ఒకటని ఆయన అన్నారు.

హిందూమహాసముద్రం మిగతా దాటిలో పోలిస్తే ప్రశాంతంగానే వున్నదని అక్కడి ఉద్రిక్త పరిస్థితిని స్పష్టంచే విధంగా ఏ 'అగ్రరాజ్యమూ' వ్యవహరించవలసిన అవసరంలేదని అలా చేయడం అంతర్జాతీయ సంబంధాల భూమనస్యతకు భంగకరమని శ్రీ చావన్ హెచ్చరించారు.

విమాన ప్రమాదం

అడిస్‌అబాబా, నవంబరు 20

ఇక్కడకు 270 కిలోమీటర్ల దూరాన కొండమీదట్టంగా వద్ద ఇథియోపియాకు చెందిన ప్రయాణికుల విమానం కూలిపోయింది

(ప్రయాణికులు దాదాపు మంది మృతి చెందిడం, మరికొంతమంది గాయపడటం జరిగింది. అయితే అధికార సమాచారం అందలేదు

పటాడికి అస్వస్థత

బెంగుళూరు, నవంబరు 20

భారత్ క్రికెట్ జట్టు కెప్టెన్ పటౌడికి ఫ్లూ వచ్చినదని జట్టు మేనేజర్ శ్రీ రామ్‌చంద్ తెలిపారు

శుక్రవారంనాడు చెన్నపట్టి ప్రారంభ మయ్యేనాటికి పటౌడి ఆరోగ్యం మెరుగు కాగలదనే ఆశాభావాన్ని రామ్‌చంద్ వ్యక్తం చేశారు.

వెస్టిండీస్ క్రీడాకారులకు జ్వరం

వెస్టిండీస్ క్రీడాకారులలో నలుగురికి జ్వరం, జలుబు కలిగిందని జట్టు మేనేజర్ శ్రీ అలిగ్జాండర్ చెప్పారు

రేపటికి వారి ఆరోగ్యం మెరుగు పడుతుందని చెప్పారు

సిరియా కు సోవియట్ యుద్ధ నౌకలరాక

కైరో, నవంబరు 20

నల్ల సముద్ర నౌకాదళ కమాండర్ అడ్మిరల్ నికోలాయ్ ముసెరిన్ నాయకత్వాన మూడు సోవియట్ యుద్ధ నౌకలు నేడు సిరియా ఓడరేవు లటాకియాకు స్నేహయాత్ర నిమిత్తం వచ్చాయని పత్రికా సిరియా వార్తా సంస్థ తెలిపింది

వీటిలో క్రూయిజర్, డెస్ట్రాయర్, సబ్‌మెరైన్‌లు వున్నాయి.

ఈ నౌకలకు రేపులో సిరియా నౌకా దళ అధికారులు అధికార స్వాగతం అందిస్తారు

కాంతి పుంజం

మాస్కో, నవంబరు 21

వర్తమాన హిందీ కవితల సంకలనం ఇక్కడి రష్యన్ భాషలో ప్రచురింపబడింది. "కాంతి పుంజం" పేరిట వచ్చిన ఈ పుస్తకాన్ని సోవియట్ సాహితీ వర్గాలు, సామాన్య ప్రజలు కూడా ఆదరంతో అందుకున్నారని ఎ. పి ఎన్. కథనం మైథిలీ శరణ్‌గుప్త నుండి భూమిర్ వరకూ 27 గురి కవితలు యిందులో వున్నాయి.

రోమన్ కాథలిక్‌ల బెర్లిన్ మహాసభ

బెర్లిన్, నవంబరు 21

యూరప్‌లోని 24 దేశాలకు చెందిన రోమన్ కాథలిక్‌ల మహాసభ నిన్న ఇక్కడ ప్రారంభమయింది

నేడు రేపు కూడా జరిగే ఈ సభలో యూరప్ భద్రత, నిరాయుధీకరణ, సామ్రాజ్యవాద వ్యతిరేక సంప్రదాయం, మానవహక్కులకై పోరాటం మొదలయిన అంశాలపై చర్చిస్తారు

మతాధికారులనుండి, సామాన్య రోమన్ కాథలిక్‌ల వరకూ 240 మంది ప్రతినిధులు ఇందులో పాల్గొంటున్నారు. ప్రపంచశాంతిని సంరక్షించి, సంపదటంపరిచి, విస్తరించేందుకు దత్తాంద్రక్రిత్రం జర్మన్ ప్రధానమంత్రి రివిల్లిన్‌లో జరిగిన 'బెర్లిన్ మహాసభ" అనంతరం ప్రస్తుత 5వ స్థిరనిధి సమావేశం జరుగుతోంది.

ప్రతిపక్షనాయకులతో జె. పి. భేటీ

న్యూఢిల్లీ, నవంబరు 21

సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ నిందిశేట్ నాయకులు శ్రీ కామరాజ్, ఆశోక్‌మెహతాలతో చర్చించారు

ఆయన ముందు కామరాజ్‌తో చర్చించారు. చర్చలసమయంలో పరోక్షనుకులెవరూ పాల్గొనలేదు చర్చలు 45 నిముషాలసేపు సాగాయి

తర్వాత వెంటనే నిందిశేట్ అధ్యక్షులు శ్రీ అశోక్ మెహతాతో సంభాషించారు

అనంతరంఆయన మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీయుతులు సంబూద్రిపాద్, పి సుందరయ్య, పి రామమూర్తితో 90 నిముషాలసేపు చర్చించారు

తర్వాత శ్రీ సంబూద్రిపాద్ విలేకరులతో మాట్లాడుతూ తాను, రామమూర్తి తిరిగి శనివారం జయప్రకాశ్‌ను కలుస్తామన్నారు.

నేటి చర్చల స్వభావాన్ని వివరించడానికి ఆయన నిరాకరించారు.

బీహార్ ఆందోళనకు సంబంధించి మార్క్సిస్టునాయకులు జయప్రకాశ్‌ను కొన్ని వివరణలు కోరినట్లు తెలుస్తున్నదని యు ఎన్. ఐ కథనం.

రు. 1 కోటి 5 లక్షల బంగారం స్వాధీనం

మధుబనిలో వ్యాపారస్తుని ఇంటినుండి

పాట్నా, నవంబరు 20

మధుబనిలో ఒక వ్యాపారస్తుని ఇంటిపై పోలీసులు, ఆదాయపు పన్ను, కస్టమ్సుశాఖ అధికారులు సంయుక్తంగా జరిపిన దాడిలో రు 1 కోటి 5 లక్షల విలువచేసే బంగారం, వెండి స్వాధీనం చేసుకొన్నారు.

నాల్గురోజులపాటు జరిగిన సోదాలో మొత్తం 58 క్వింటాళ్ళ వెండి, 3 కేజీల బంగారం పట్టుబడింది

ఈ బంగారాన్ని వెండిని 78 పెట్టెల్లో దర్భాంగాకు పంపించారు

రు.10 లక్షల విలువ గల బంగారం స్వాధీనం

ఇండోర్, నవంబరు 20

బర్లన్‌పూర్‌లో గత అదివారంనాడు ఒక ఇంటిపై దాడిచేసి రు 10 లక్షలకు పైగా విలువగల బంగారాన్ని, ఆభరణాలను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు ఇక్కడకు ఆలస్యంగా అందిన సమాచారం తెలిపింది

విదేశీ వస్త్రాల స్వాధీనం

బొంబాయి, నవంబరు 20

గత 48 గంటల్లో కస్టమ్సు అధికారులు జరిపిన దాడుల్లో రు. 30 లక్షల విలువచేసే వస్తువులు, అందులో ఎక్కువభాగం వస్త్రాలను స్వాధీనం చేసుకొన్నారు.

'మనీష' మార్కెట్‌లో జరిపిన దాడులు పాపు యజమానులను అరెస్టుచేసి ఆ షాపుల్లో వున్న రు 2 లక్షల విలువచేసే వస్తువులను స్వాధీనం చేసుకొన్నారు

వెర్సోవాలో ఒక లాంచి మండి, జుహులో రెండు వాహనాలనుండి రు. 10 లక్షల విలువచేసే విదేశీ వస్త్రాలను, వంకాడ్ కాలనీలో ఒక బట్టలదుకాణం నుండి రు 1 లక్ష విలువచేసే విదేశీవస్త్రాలను, స్వాధీనం చేసుకొన్నారు.

విమాన ప్రమాదంలో 59 మంది మృతి

లుఫ్తాన్సా ప్రకటన

ఫ్రాంక్‌ఫర్ట్, నవంబరు 21

నైరోబి విమానాశ్రయంలో నిన్న జరిగిన విమాన ప్రమాదంలో 59 మంది తుదిపోయారని, 98 మంది అతికియదవద్దారని రాత్రి పశ్చిమ జర్మనీ ఎయిర్ లైన్స్ అధ్యక్షుడు ఎయిర్ లైన్స్ ప్రకటించింది

ప్రాణాలతో బయటపడ్డ వారిలో 18మంది ఎయిర్ లైన్స్ సిబ్బంది. ఇందులో మొత్తం సిబ్బంది సంఖ్య 17

విజయవాడలో టెన్నిస్ పోటీలు

విజయవాడ నవంబరు 20

ఆంధ్ర తెలంగాణ అవరణలో నవంబరు 22 వ తేదీన జరిగే టెన్నిస్ పోటీలలో అమ్మతిరాజ్ పోదులు పాల్గొంటారు

బ్రిజన్‌కు చెందిన జాన్ పేలర్, అమెరికాకు చెందిన జాన్‌అండ్రూస్‌లు కూడా పాల్గొంటారు 22 వ తేదీన వీరంతా సింగిల్స్ పోటీలలోను, డబుల్సు పోటీలలోను పాల్గొంటారు. నవంబరు 23 వ తేదీన కూడా కవర్స్ సింగిల్స్, మరో డబుల్సు పోటీ జరిగుతాయి.

శాంతికి విఘాతం కల్పించే సెంటో నౌకా విన్యాసాలు

లోక్‌సభలో రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 20

భారత - పాకిస్తాన్‌లమధ్య మామూలు సంబంధాలు ఏర్పాటుకు దోహదంచేసే వివిధ ప్రతిపాదనల అమలుకు సెంటో విన్యాసాలలో పాకిస్తాన్ పాల్గొనటం అవరోధం కల్పిస్తుందని రక్షణమంత్రి శ్రీస్వరణ్‌సింగ్ నేడు లోక్ సభలో ప్రకటించారు

భారతదేశానికి సంబంధించి దుస్సాహసికపంథా చేపట్టటం తమ స్వంత ప్రయోజనాలకు మంచిదికాదన్న విషయాన్ని పాకిస్తాన్ గుర్తించాలన్నారు హిందూ మహాసముద్రంలో సెంటో కూటమి దేశాల నౌకా విన్యాసాలపై కొంతమంది సభ్యుల ఆందోళనకు సమాధానమిస్తూ ఉపఖండంలో శాంతిని నిలిపివేసే ప్రయత్నాలను ఈ యుద్ధ విరమణం దెబ్బతీస్తుందన్నారు.

విన్యాసాలలో అమెరికా, బ్రిటన్, పాకిస్తాన్, ఇరాన్, టర్కీలు పాల్గొంటున్నాయి గతంలో కూడ సెంటో విన్యాసాలు జరిగాయి అయితే యిప్పుడు గతంలో వాటికన్న చాల పెద్దయిత్తున జరుగుతున్నాయి. విన్యాసాలలో పాల్గొంటున్న దేశాలలో మూడు (అమెరికా, బ్రిటన్, టర్కీ) నాటో కూ



ప్రేక్షక మహాశయులకు నమస్కారములు

ఎవిఎమ్ వారి వర్ణచిత్రం "నోము" లో నటించి మీ అందరి అభిమానాలకు పాత్రుణ్ణయ్యాను!

చిత్రం ఆరంభంనుండి, ఆఖరువరకు "ఈశ్వరా" "ఈశ్వరా" అని పిలిచే నన్ను, నా నోములు పండి "నాగేశ్వరా" అని మీ అందరి చేత పిలిపించుకునే అదృష్టానికి కారణ భూతమైన కథకూ, ప్రోత్సాహించిన ప్రేక్షకవర్గులకూ అవకాశమిచ్చిన నిర్మాతలకు, నా హృదయ పూర్వక వందనములు

ఇట్లు
మీ
రామకృష్ణ

VIJAYA